
## పెట్రో కెమికల్ రంగంలో

# ఏపీలో అపార అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి )

**టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్**

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్సార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో భారీవర్షాలపై దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

(మొదటిపేజీ తరువాయి )

వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహాలతో చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

# తురకపాలెంలో వరుస మరణాలు

(మొదటిపేజీ తరువాయి )

తురకపాలెం గ్రామంలో ఆరు నెలలుగా సాగుతున్న మరణాలు ఒక అంతులేని కథలాగా సాగుతున్నాయి. వైయస్ఆర్‌సీపీ నేతృత్వంలో ఇప్పటికే ఐదు సార్లు గ్రామాన్ని సందర్శించడతో పాటు బాధిత కుటుంబాలతో మాట్లాడటం జరిగింది. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై ఇప్పటికే కలెక్టర్‌ని కూడా కలిసి వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం కూడా అందజేశాం. ఇప్పటికే 45 మరణాలు సంభవించినా వ్యాధి నివారణపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. ఆధునిక వైద్యశాస్త్రం అందుబాటులో ఉన్నా గుంటూరుకి కూత వేటు దూరంలో ఉన్న తురకపాలెం గ్రామంలో పరిస్థితి ఇలా ఉందంటే ఇది ఖచ్చితంగా ప్రభుత్వ అసమర్థత, అలసత్వమే. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడాలి. బాధితులకు మెరుగైన వైద్యం అదించాలి.మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం చెల్లించాలి: మాజీ మంత్రి సాకె శైలజానాథ్‌తురకపాలెం గ్రామానికి చెందిన శీలం సలోమి(40) అనే మహిళ ఒళ్లంతా గడ్డలతో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆరు నెలలుగా గ్రామంలో తాగునీరు కలుషితమై ఇప్పటికే 45 మంది చనిపోయినా ఈ ప్రభుత్వంలో చలనం రావడం లేదు. జ్వరమొస్తే వారం రోజుల్లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నా ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టుగా కూడా లేదు. వరుస మరణాలకు గల కారణాలను చెప్పడానికి ప్రభుత్వం ఇంకా వెనుకాడుతోంది. గ్రామం మొత్తాన్ని స్క్రీనింగ్ చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. దళితవాడలోనే ఎక్కువమంది బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల్లోనూ ఎక్కువ మంది వారే ఉన్నారు. పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తులు చేస్తున్నా అధికారులు వినిపించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వానికి ప్రజారోగ్యం పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదని చెప్పడానికి తురకపాలెం ఘటనే ఉదాహరణ. ప్రజల ప్రాణాలకు డబ్బులతో విలువ కట్టాలని చూస్తున్నారు. మృతుల్లో కొద్దిమందికే రూ.5 లక్షలు పరిహారం అందించి చేతులు దులిపేసుకోవడం చాలా దారుణం. గ్రామంలో పరిస్థితి ఇంతదారుణంగా ఉన్నా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కనీసం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. తురకపాలెం మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం చెల్లించాలి. తక్షణం ప్రత్యేకమైన టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసి గ్రామానికి 5 కిమీల పరిధిలో అందరికీ టెస్టులు నిర్వహించాలి. గ్రామస్తులకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలి. స్థానికంగా పర్మినెంట్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలి: పత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి బాలసాని కిరణ్‌గుంటూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న తురకపాలెం గ్రామంలో జరుగుతున్న వరుస మరణాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నా ప్రభుత్వంలో మాత్రం చలనం రావడం లేదు. శీలం సలోమి అనే మహిళ అస్వస్థతకు గురై గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి చాలా దారుణంగా ఉంది. స్థానికంగా చికిత్స తీసుకుంటున్న ఇలాంటి వారు తురకపాలెం గ్రామంలో ఇంకా చాలామంది ఉన్నారు. గ్రామంలో ఆరు నెలలుగా వరుస మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్నపాపాన పోవడం లేదు. బాధితులు దళితులే కదా అనే చులకనభావం ప్రజల్లో కనిపిస్తోంది. తురకపాలెం గ్రామస్తులను ప్రజలు సామాజిక బహిష్కరణకు గురవుతున్నారు. మెలిడియోసిస్ కారణంగానే చనిపోతున్నారని వైద్యులు చెబుతున్నా గ్రామస్తులకు సురక్షిత మంచినీరు ఇవ్వలేకపోతున్నారు. తురకపాలెం గ్రామంలో వరుస మరణాలకు గల కారణాలను తక్షణం వెల్లడించాలి. స్థానికంగా పర్మినెంట్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి గ్రామస్తులందరికీ రక్త పరీక్షలు చేయాలి. ఈ గ్రామ దుస్థితిపై వైద్యసిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలి.నేషనల్ హెల్త్ మిషన్ సాయం తీసుకోవాలి: వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉన్న తురకపాలెం గ్రామంలో 45 మంది అంతుచిక్కని వ్యాధులతో వరుసగా చనిపోతున్నారు. ఈ మరణాలకు స్పష్టమైన కారణాలు ప్రభుత్వం చెప్పడం లేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరుగుతున్న మరణాలు. ఇవి హత్యలుగానే వైయస్ఆర్‌సీపీ భావిస్తోంది. గుంటూరు నగరానికి కూతవేటు దూరంలోనే వరుస మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకపోతే నేషనల్ హెల్త్ కమిషన్ సాయం తీసుకుని వరుస మరణాలపై దర్యాప్తు చేయాలి

# టీమిండియా ఓటమి..

(మొదటిపేజీ తరువాయి )

రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రోహిత్ శర్మ (97 బంతుల్లో 73), శ్రేయస్ అయ్యర్ (77 బంతుల్లో 61) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత అక్షర్ పటేల్ (41 బంతుల్లో 44) వేగంగా ఆడటంతో భారత్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా 4 వికెట్లతో చెలరేగగా, జేవియర్ బార్ట్‌లెట్ 3, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు.అనంతరం 265 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఛేదనలో ఆసీస్‌కు కూడా శుభారంభం దక్కలేదు. అయితే, మాథ్యూ షార్ట్ (78 బంతుల్లో 74 పరుగులు) కీలక ఇన్నింగ్స్‌తో జట్టును గెలుపు బాటలో నడిపించాడు. మధ్యలో వికెట్లు పడుతున్నా, యువ ఆటగాడు కూపర్ కనోలీ (53 బంతుల్లో 61 రన్స్ నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చివరి వరకు నిలిచి జట్టును గెలిపించాడు. అతనికి మిచెల్ ఓవెన్ (23 బంతుల్లో 36 రన్స్) మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో ఆసీస్ విజయం సులభమైంది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ తలో రెండు వికెట్లు తీశారు. సిరాజ్, అక్షర్ పటేల్‌కు చెరొక వికెట్ దక్కింది. ఈ విజయంతో సిరీస్‌ను ఆసీస్ సొంతం చేసుకోగా, చివరి మ్యాచ్ నామమాత్రంగా మిగిలింది. ఇరుజట్ల మధ్య మూడో వన్డే అక్టోబరు 25న సిడ్నీలో జరగనుంది



## గూగుల్ పై జగన్ మాటలను

# అతని కుటుంబం కూడా నమ్మదు

అని ఘాటుగా విమర్శించారు. బలహీన వర్గాలను వేధించడం జగన్ డీఎన్ఏలో ఉందని, గతంలో జరిగిన అనేక కేసుల్లో (ఉదా: సుధాకర్ బాబు నుంచి సలామ్ వరకు) తప్పు చేసిన వారిని కాపాడారని ఆరోపించారు.

జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలపై కోపం ఉందని, పెట్టుబడులు, ఉద్యోగాలు రాకుండా రాష్ట్రంలో అనిశ్చితిని సృష్టించేందుకు అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు (యూఏఈ), నారా లోకేష్ (ఆస్ట్రేలియా) డబుల్ ధమకాలా పర్యటనలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, యువతకు ఉద్యోగాల కోసం పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కానీ జగన్ రెడ్డి లండన్ కు ఎందుకు వెళ్లాడో...ఎక్కడెక్కడ తిరిగాడో ఎవ్వరికీ తెలియదని, తన ఆస్తులు కాపాడుకోవడానికి వెళ్లడేమోననే అనుమానం కల్గుతుందని అన్నారు. సిబీఐకి తన తప్పుడు ఫోన్ నెంబర్ ఎందుకిచ్చారో జగనే చెప్పాలని అన్నారు. నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని, తప్పు చేసిన జయచంద్రారెడ్డి, జనార్ధన్ రావు ఎవరైనా శిక్షార్హులేనని అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న '%జీ% బ్రాండ్స్' (సెలబ్రేట్, గ్రీన్ ఛాయిస్, రాయలసీమ, ఛాంపియన్, ఓల్డ్ టైమర్) చెక్ చేయించగా వాటిలో 'వాల్‌కెనిన్' అనే ప్రమాదకర రసాయనం ఉన్నట్లు తేలిందని, దీని వల్లే గతంలో 30 వేల మరణాలు సంభవించాయని ఆరోపించారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే మద్యం ఎక్కడ తయారవుతుందో, డిస్టిలరీ వివరాలు వస్తాయని, ఈ విధానం ద్వారా నకిలీ మద్యాన్ని అరికడతామని వివరించారు. గంజాయి రహిత, డ్రగ్స్ రహిత, నకిలీ మద్యం లేని రాష్ట్రంగా చేయాలని పనిచేస్తున్నామని తెలిపారు. మోదీ గారి ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు, చంద్రబాబు నాయుడు గారి కృషి, లోకేష్ గారి పర్యటనల ద్వారా పెట్టుబడిదారులు వస్తున్నారని, విశాఖపట్నం ఐటీ హబ్‌గా, తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్ గా, బెంగళూరు/ఓర్వకల్లు ఏరోస్పేస్ జోన్‌గా అభివృద్ధి చేయాలనే తపనతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఆధారాలు లేకుండా బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, లేదంటే తప్పుడు ప్రచారం చేసే పత్రికలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో అర్గనైజ్డ్ గా ఎక్కడ జూదం జరుగుతున్నా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రేపల్లెలో గానీ, ఇంకెక్కడైనా, ఎవరు తప్పు చేసినా గానీ కూటమి ప్రభుత్వం వదలి పెట్టదని అన్నారు. రేపల్లెలో జూదంపై 2022లో తాను అప్పటి సీఎం జగన్ కు లేఖ రాస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రేపల్లె నియోజకవర్గ ప్రజలు తనను కుటుంబ సభ్యుడిగా చూస్తారని, 'రేపల్లె డాన్' అనే మాటలు అవాస్తవమని అలాంటి పనులు తాను చేయనని పేర్కొన్నారు. తాను చంద్రబాబు నాయుడు గారి శిష్యుడిగా రాష్ట్ర అభివృద్ధిలో భాగమవుతానని స్పష్టం చేశారు.

## వైయస్ఆర్‌సీపీ వేసిన విత్తనమే

# డేటా సెంటర్

(మొదటిపేజీ తరువాయి )

నకిలీ మద్యం తయారు చేసి, విచ్చలవిడిగా విక్రయాలు జరుపుతూ దొరికిపోయిన వైనాన్ని మనం గమనించాం. వాటాల్లో తేడా రావడంతో ఇదంతా బయటకు వచ్చింది. ఒక్క మొలకలచెరువులోనే 20,208 బాటిళ్లలో నింపిన నకిలీ సరుకు దొరికింది...

గూగుల్ డేటా సెంటర్-వాస్తవాలు

గూగుల్ డేటా సెంటర్ వారం పది రోజుల నుంచి బాగా చర్చ జరుగుతున్న టాపిక్. ఆశ్చర్యం కలిగించే విధంగా వార్తలు వింటున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పరిపాలనను ఈరోజున ఎవరైనా చూస్తే.. ఒకపక్క పరిపాలన గాలికొదిలేసి మరోపక్క రాష్ట్రంలో యాడ్ ఏజెన్సీ నడిపిస్తున్నట్టుగా కనిపిస్తోంది. మాటలు చూస్తేనేమో కోటలు దాటుతున్నాయ్. పెర్ఫార్మెన్స్ చూస్తే వీక్. వేరే వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్‌ని తాను చోరీ చేయడంలో చంద్రబాబు పీక్. రాష్ట్రం ఇవాళ ఒక యాడ్ ఏజెన్సీ మాదిరిగా నడుస్తోంది. మే 3, 2023న అదానీ డేటా సెంటర్‌కి శంకుస్థాపనప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు వ్యవహరించిన తీరు తన సంకుచిత బుద్ధిని చాటుతుంది. నిజంగా వాస్తవాల్లోకి పోతే వైయస్సార్సీపీ ప్రభుత్వంలో విశాఖ నగరాన్ని ఇంటర్నేషనల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా 2020 నవంబర్‌లో అంటే కోవిడ్ సమయంలో కూడా అదానీ డేటా సెంటర్‌కి బీజం పడింది. దాని ఫలితంగా 2023 మే 3వ తారీఖున అదానీ డేటా సెంటర్‌కి శంకుస్థాపన కూడా వేయడం జరిగింది. అదొక్కటే కాదు. సబ్సీ కేబుల్ తద్వారా డేటా ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు సింగపూర్ నుంచి తీసుకొచ్చే కార్యక్రమానికి కూడా అంకురార్పణ అప్పుడే ప్రారంభమైంది. ఈ సబ్సీ కేబుల్ అనేది డేటాని తీసుకురాకపోతే ఏ డేటా సెంటర్ రాదు. దని అంకురార్పణ జరక్కపోతే ఏ డేటా వచ్చే అవకాశమే లేదు.ఈ సబ్ సీ కేబుల్ అనేది డేటాను తీసుకురాకపోతే.. ఏ డేటా సెంటరూ రాదు..దాని అంకురార్పన జరగకపోతే .. అసలు ఏ డేటా వచ్చే అవకాశం లేదు. అదానీ డేటా సెంటర్ ఫౌండేషన్ స్టోన్ వేయకుంటే..రాకపోతే.. మే 3, 2023న అదానీ డేటా సెంటర్ కు ఫౌండేషన్ పడింది. ఆయనకు కోవిడ్ అయిపోయిన వెంటనే 2020, నవంబర్ లో అలాట్ మెంట్ చేశాం. ఇవి రెండు చాలా ముఖ్యమైన విషయాలు..దీని వెనుక వైయస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన కృషి, మరీ ముఖ్యంగా అదానీ చేసిన కృషి, కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి, సింగపూర్ చేసిన కృషి అందరి కృషి వల్ల ఈ రోజు దాని కొనసాగింపులో భాగంగా ఈరోజు గూగుల్ రావడం జరిగింది. వైయస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన, ఆ రోజు వేసిన సీడే ఈ రోజు ఈ డేటా సెంటర్ కొనసాగింపు. అదానీ పెట్టే 1000 మెగావాట్ల కొత్త ప్రాజెక్టు.. ఇంతకు ముందు అదానీ పెట్టిన 300 మెగావాట్ల ప్రాజెక్టు కు విస్తరణే..గూగుల్ పెడుతుందని చెప్పే ఈ 1000 మెగావాట్ల ప్రాజెక్టు.. అదానీ పెట్టిన 300 మెగావాట్ల ప్రాజెక్టుకు విస్తరణేఇది టైమ్స్ ఆఫ్ ఇండియా క్లిప్పింగ్. వెరీ ఇంపార్టెంట్ క్లిప్పింగ్.. టైమ్స్ ఆఫ్ ఇండియాలో 11 అక్టోబర్ 2022కు సంబంధించిన పేపరులోని ఐటం. గూగుల్‌అసోసియేషన్ విత్ అదానీ ఎంటర్ ప్రైజెస్ రిపోర్టెడ్ ఇన్ అక్టోబర్ 2022.గూగుల్ టేక్స్ ఆన్ లీజ్. 4.6 ల్యాక్స్ స్కేర్ ఫీట్ స్పేస్ ఎట్ అదానీ డేటా సెంటర్ ఎట్ నోయిడానా.అదానీ, గూగుల్ కు మధ్య బిజినెస్ రిలేషన్ షిప్ అక్టోబర్ 2022లో నోయిడాలో ఒప్పందం కుదిరింది.. ఇదివారి మధ్య వ్యాపార సంబంధాన్ని చూపించే పేపర్ క్లిప్పింగ్ ఇది. ఈ నేపథ్యంలో విశాఖలో 3 మే, 2023న ఫౌండేషన్ స్టోన్ వేశారు. సింగపూర్ నుంచి సబ్ సీ కేబుల్ తీసుకువచ్చే అంశంపై కూడా అంకురార్పన అప్పుడే జరిగింది. అదానీకి ల్యాండ్ ఇస్తూ 2020 నవంబర్ లో జీవో ఇస్తే...2021లో నాటి వైయస్సార్ సీపీ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ లేఖలో చాలా స్పష్టంగా సింగపూర్ గవర్నమెంట్ ను ఫెసిలిటేట్ చేయమని చెప్పి%ౌ% సింగపూర్ నుంచి విశాఖ పట్నానికి సబ్ సీ కేబుల్ తీసుకువచ్చే ప్రక్రియలో వారిని కూడా భాగస్వామ్యులను కమ్మని చెప్పి..సింగపూర్ ప్రభుత్వానికి.. ఏపీ ప్రభుత్వం 9-3-2020న లేఖ రాసింది. ఈ లేఖలో ప్రతి పేరాలో చాలా ముఖ్యమైన విషయాలు అర్థమవుతాయి. మీడియాకు అందుబాటులో పెడతాం. (లాస్ట్ పేరా చదివి వినిపించిన జగన్ )సింగపూర్ నుంచి విశాఖకు దాదాపు 3900 కి.మీ. సముద్రంలోంచి ఈ సబ్ సీ కేబుల్ వేయాలి. వేసి ఆ కేరిడార్ ను క్రియేట్ చేస్తే ఆ డేటాను విశాఖ పట్నానికి తీసుకురాగలుగుతాము. అదానీ డేటా సెంటర్ కడితే..అప్పుడు ఆ డేటా అక్కడికి వస్తుంది. అదానీకి, గూగుల్ కు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలను నోయిడాలో 2022లో దీనికి సంబంధించి స్పేస్ విషయమైన ఒప్పందం... ఆ రెండు సంస్థల మధ్య వ్యాపార భాగస్వామ్యం విషయం టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురించిన క్లిప్పింగ్ ను మనం చూశాం. వీరి భాగస్వామ్యం కొనసాగింపులో భాగంగా మనం విశాఖపట్నంలో డేటా సెంటర్ పెట్టాలి అని అనుకోవడం..వీళ్లకి 2020 నవంబర్ లో స్థలం ఇవ్వడం..9-3-2021లో సింగపూర్ ప్రభుత్వానికి సబ్ సీ కేబుల్ తీసుకువచ్చేందుకు ఫెసిలిటేట్ చేయమని సింగపూర్ ప్రభుత్వానికి లేఖ రాయడం, ఆ తర్వాత 2023న ఈ అదానీ డేటా సెంటర్ కు ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగాయి. ఇదీ బ్యాక్ గ్రౌండ్. 300 మెగావాట్ల డేటా సెంటర్ కు నాటి అదానీ, వైయస్సార్ సీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వం, గూగుల్ ఏ విధంగా అడుగులు వేశారో చెప్పడానికి సంబంధించిన ఆధారాలు, డాక్యుమెంట్లు ఇవి.ఈరోజు చూస్తే.. విశాఖలో గూగుల్ కు మొన్న జరిగింది చూస్తూ..చంద్రబాబు చెప్పకూడదని ఎంత తాపత్రయపడ్డాడో.. వేరేవారికి క్రెడిట్ ఇవ్వాల్సి వస్తుంది..తనకు క్రెడిట్ రాదని చెప్పి..చంద్రబాబు దాచిపెట్టాలని ప్రయత్నం చేశాడో దానికి సంబంధించిన విషయం.. ఇక్కడ కూడా వైజాగ్ లో అదానీ ఇన్ ఫ్రాకు సంబంధించిన కంపెనీలే..ఈ సెంటర్ ను నిర్మిస్తున్నాయి. గూగుల్ కు సంబంధించిన అలెగ్జాండర్ స్మిత్ అప్పట్లో మన ఐటీ సెక్రటరీ భాస్కర్ కు ఇది 4అక్టోబర్ 2025 ఢిల్లీకి పోయి హడావుడి చేసి..సంతకాలు పెట్టకముందు. టెన్స్ డేస్ ముందు..లేఖ రాశారు. డియర్ మిస్టర్ భాస్కర్..థ్యాంక్యు ఫర్ దిస్ డిటెయిల్డ్ డిస్కషన్ దిస్ వీక్. ఐ పర్టిక్యులర్లీ అప్రిషియేట్ ఆల్ యువర్ ఎఫర్ట్స్ వైల్ యూ హావ్ బీన్ ట్రావలింగ్ ఇంటర్నేషనల్లీ..ఇన్ ఆర్డర్ టూ ఎన్ ష్యూర్ క్లియర్ కో ఆర్డినేషన్ ఆన్ ఆల్ మేటర్స్. రిలేటెడ్ టూ ల్యాండ్ ప్రిపరేషన్ అండ్ ఆలాట్ మెంట్. వీ వుడ్ లైక్ టూ ఆథరైజ్ మిస్టర్ సంజయ్ బుటానీ..ఆఫ్ అదానీ టూ సర్వ్ ఏజ్ ఏన్ ఆథరైజ్డ్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్. ఏపీ గవర్నమెంట్ ఇన్ ప్రిపేరేషన్ ఫర్ ది ల్యాండ్ అలాట్ మెంట్ యాజ్ షేర్డ్ విత్ యూ ప్రీవియస్ లీ. టూ ఫెసిలిటేట్ ద ల్యాండ్ అలాట్ మెంట్ ప్రాసెస్. ప్లీజ్ సీ ద అటాచ్డ్ డిటెయిల్స్ ఆఫ్ ద రిలవెంట్ అదానీ ఎంటిటీస్..దట్ వీ ఆర్ ఆథరైజింగ్..టూ బీ యూజ్డ్ ఫర్ ది ఫార్మల్ అలాట్ మెంట్ ప్రాసెస్ ఈచ్ ఆఫ్ ద త్రీ సైట్ లొకేషన్స్. దాని అర్థం అదానీ ఇన్ ఫ్రా కి సంబంధించిన మూడు కంపెనీలకు ల్యాండ్ అలాట్ మెంట్ చేయమంటూ గూగుల్ అప్పటి ఐటీ సెక్రటరీ భాస్కర్ కు లేఖ రాసింది. ఇన్ డీపీఆర్ డిస్కషన్స్..ఆల్ ఇన్సెంటివ్స్ ఇన్ ది జీవో వీల్ బీ గివెన్ టూ ది అప్లికెంట్..రాడెన్ ఇన్ ఫో టెక్ ప్రై.లిమిటెడ్. వన్స్ జీవో ఈజ్ ఇష్యూడ్. వీ విల్ దేర్ ఆఫ్టర్ మిస్టర్ భాస్కర్. ఎట్ ద కెపాసిటీ ఆఫ్ ఐటీ సెక్రటరీ..టోటల్ గా ఈ ప్రాజెక్టుకు సంబంధించి గూగుల్ ను తీసుకువచ్చేదానికి అదానీ 87వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. దిస్ ప్రాజెక్టు ఈజ్ డెవలప్డ్ బై అదానీ. 10 బిలియన్ డాలర్స్ ఖర్చు చేసి గూగుల్ ను తీసుకువచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఎంటైర్ ప్రాజెక్ట్ విల్ బీ కన్స్ట్రక్టెడ్ బై అదానీ. వరల్డ్ లార్జెస్ట్ డేటా సెంటర్. కట్టిన తర్వాత గూగుల్ క్లయింట్ గా వాడుకుంటుంది. ఇంతకు ముందు చెప్పినట్లు.. కేబుల్ రావాలి..డేటా సెంటర్ కట్టాలి.. అప్పుడు గూగుల్ వస్తుంది. ఈ డేటా సెంటర్ కు సంబంధించిన హార్డ్ వేర్, టెక్నాలజీని గూగుల్ సమకూరుస్తుంది.నిజంగా ఇలాంటి డేటా సెంటర్ ను మన దేశానికి చెందిన అదానీ లాంటి గొప్ప కంపెనీ కడుతోందని గొప్పగా, గర్వంగా చెప్పుకోవాల్సింది పోయి.. 10 బిలియన్ డాలర్స్ తీసుకొచ్చి ఇక్కడ పెట్టి ఇంత కష్టపడి, కేంద్ర ప్రభుత్వం, సింగపూర్ గవర్నమెంట్, వైయస్సార్ సీపీ గత ప్రభుత్వం, 87 వేల కోట్ల పెట్టుబడి.. ఇన్ని పెట్టిన తర్వాత గూగుల్ వస్తోంది. క్రెడిట్ అనేది ఎవరికి ఇవ్వాలి?కనీసం అదానీ 87 వేల కోట్లు పెడుతున్నాడు, గూగుల్ ను తెస్తున్నాడు.. థ్యాంక్యూ అని చెప్పాడా చంద్రబాబు కనీసం. క్రెడిట్ ఇచ్చాడా కనీసం. ఎందుకు భయపడుతున్నాడు క్రెడిట్ ఇవ్వడానికి? ఆ పేర్లన్నీ చెప్పడం మొదలు పెడితే బ్యాగ్రౌండ్ లోకి పోతుంది. వైసీపీ ప్రభుత్వంలోనే ఇది 300 మెగావాట్లకు సంబంధించి అప్పుడే బీజం పడింది, అప్పుడే గూగుల్ కు అదానీకి రిలేషన్ ఉన్నింది, అప్పుడే జగన్ ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వం సింగపూర్ గవర్నమెంట్ కు లేఖ రాసింది, అప్పుడే కేంద్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ అయ్యి, అదానీ ఇన్వాల్వ్ అయ్యి, వైయస్సార్ సీపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ అయ్యి.. ఇంత మంది ఇన్వాల్వ్ అయ్యి ఈ గూగుల్ ను ఇక్కడికి తీసుకొచ్చేదానికి బీజం పడింది అని చెప్పడానికి చంద్రబాబు నాయుడు హెసిటేట్ చేశాడు. ఎందుకంటే క్రెడిట్ ఇవ్వడానికి ఇష్టం లేదు. ఇక్కడ మరో కీలకమైన విషయం చెప్పాలి. వెరీ వెరీ ఇంపార్టెంట్. ఈ డేటా సెంటర్ లో అతి ముఖ్యమైన అంశం.. సముద్ర గర్భంలో వేస్తున్న కేబుల్. సబ్ సీ కేబుల్. సింగపూర్, విశాఖపట్నం 3900 కిలోమీటర్లు. ఈ మేర వైజాగ్ కు కేబుల్ వేయాలి. అదానీ డేటా సెంటర్ ఏర్పాటులో భాగంగా ఈ కేబుల్ తీసుకుని రావాలి, కేంద్ర ప్రభుత్వం, అప్పట్లో వైయస్సార్ సీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వం.. వీరందరూ ఇన్వాల్వ్ అయ్యింటేనే ఇది జరుగుతోంది. చాలా చాలా ఇంపార్టెంట్ విషయం ఇది.ఈరోజు అంతా అయిపోయిన తర్వాత ఈయనొచ్చి ఈయన సుందర ముఖారవిందాన్ని చూసి గూగుల్ వచ్చేసినట్లుగా బిల్డప్ ఇచ్చేయడం, అసలు మిగిలిన వాళ్లందరూ చేసిన కృషిని పూర్తిగా సైడ్ లైన్ చేసేయడం, 80 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నాడు పాపం ఆయన. ఆయన్ను కూడా కనీసం వాళ్ల అకేషన్లో ఆయన కూడా లేడు. మళ్లీ ఆయన ట్వీట్ చేశాడు. ఏ స్టేజ్ కు దిగజారిపోయాడు. (అదానీ ట్వీట్ చూపించారు. చదివి వినిపించారు)గతంలో 300 మెగావాట్ల డేటా సెంటర్ కోసం 190 ఎకరాలు విశాఖపట్నంలోని మధురవాడలో 130 ఎకరాలు, కాపులుప్పాడలో 60 ఎకరాలు అదానీకి వైయస్సార్ సీపీ కేటాయించడం, అక్కడ ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. అక్కడ పనులకు శంకుస్థాపన చేయడం, సబ్ సీ కేబుల్ ను సింగపూర్ నుంచి విశాఖపట్నానికి తీసుకురావడానికి అంకురార్పణ చేయడం అప్పుడే జరిగాయి.

ఇప్పుడు ఇవాళ కొత్తగా వస్తున్న 1000 మెగావాట్ల గూగుల్ ప్రాజెక్టుకు 300 మెగావాట్లు మేం ఇచ్చేటప్పుడే డేటా సెంటర్లో ఉద్యోగ అవకాశాలు తక్కువే. కానీ డేటా సెంటర్ రావడం వల్ల ఒక ఎకో సిస్టమ్ బిల్డ్ అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది రేపొద్దున ప్రపంచాన్ని డామినేట్ చేయబోయే నెక్స్ట్ టెక్నాలజీ. ఆ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అయినా కూడా లేదా క్వాంటం కంప్యూటింగ్ కు అయినా కూడా రేపొద్దున ఫ్యూచర్లో జరిగే ఎటువంటి గొప్ప మార్పుకైనా గానీ డేటా సెంటర్ అనేది విల్ బీ ద నోడల్ పాయింట్. ఇక్కడ డేటా ఉంటే ఆ డేటాను రకరకాలుగా, మైండ్ అప్లై చేస్తే అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవుతుంది. కాబట్టి డేటా సెంటర్ అనేది కీలకం. ఎప్పుడైతే డేటా సెంటర్ వస్తుందో అప్పుడు ఎకో సిస్టమ్ బిల్డ్ అవుతుంది. ఆ ఎకో సిస్టమ్ ద్వారా గ్లోబల్ కేపబుల్ సెంటర్స్ వస్తాయి. దానికి నాంది ఆరోజు ఆ ఆలోచనలతో అక్కడి నుంచి మొదలైంది. ఆరోజుల్లో ఉట్టి 300 మెగావాట్ల డేటా సెంటర్ పెడితే ఉద్యోగాలు తక్కువ వస్తాయి కాబట్టి అంతటితో మేం ఆగలేదు. ఆరోజు అదానీకి మేం చేసుకున్న అండర్ స్టాండింగ్ కాపీ మీరు చూస్తే 25 వేల జాబులు కూడా ఇవ్వాలన్నాం. (కాపీ చూపించారు.)ఐటీ పార్క్ పెట్టాలి, స్కిల్ కాలేజీ, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ సెంటర్ ఇవన్నీ కూడా పెట్టాలని, వీటి ద్వారా 25 వేల ఉద్యోగాలు ఇవ్వాలని పార్ట్ ఆఫ్ ది అగ్రిమెంట్ చేశాం మేము అప్పట్లో. చంద్రబాబునాయుడు అనే వ్యక్తి ఈ మాదిరిగా చేయడం కొత్త కాదు ఇది. చంద్రబాబు నాయుడు పరిపాలన ఎలా ఉంటుందంటే ఎఫిషియన్సీ వీక్, వేరేవాళ్లకు సంబంధించిన క్రెడిట్ చోరీ చేయడంలో మాత్రం పీక్.అని జగన్ చెప్పారు

## భారీ వర్షాలు.. గుంటూరు జిల్లాలో స్కూళ్లకు హాలిడే



**గుంటూరు అక్టోబర్ 23 లక్ష్యం ప్రతినిధి**
గుంటూరు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ డీఈవో సీవీ రేణుక ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు తో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మొత్తం మీద భారీ వర్షం నమోదయింది .పలుచోట్ల రోడ్లపై నీరుపొంగిపుర్లేయి.జలమయమయ్యాయి .నగరంలోని ప్రధాన కుడళ్ళ వద్దఅడుగున్నరఎత్తుననీళ్లునిలిచిపోయి ,విద్యార్థుల రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు పాఠశాలలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో డీఈవో రేణుక, ఉన్నతాధికారులతో చర్చించి,విద్యార్థులు అవస్థలు పడకుండా గురువారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే గురువారం మొత్తం వర్షం మరింత ఉధృతం అయితే ,శుక్రవారం కూడా సెలవు ప్రకటించేయోచనలోఉన్నారుఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉండటంతో పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు అయోమయంలో పడ్డారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు సెలవు ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

## పెనుగంచిప్రోలు చెరువు కట్టవద్దనున్న వైన్ షాపు లో స్కానర్,ఫోన్ పే లిలేదంటున్న- వి ఎల్ టి వైన్స్



22 తేదీ రాత్రి 9 గంటలకుమద్యపానం కోసంవచ్చే వారితో అక్కడ వైన్ షాప్ కౌంటర్ లో ఉండే వర్కర్స్ ఫోను పే లేదని చెబుతున్నారు.అలా చెబటం వలన మందుబాబులకు ఈ వైన్స్ లో కల్తీ మద్యం అమ్ముతున్నారా అనే అనుమానం లేవనేత్తున్నజనం ఎందుకంటే గత ప్రభుత్వంలో ఈవిధంగానే జరిగింది.గత రాత్రి 9 గంటలసమయంలో ఖమ్మనుండి వస్తున్నఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు ఇది గ్రహించి షాప్ వారిని అడుగగా నిర్లక్ష్యం గా సమాధానం చెప్పగా వెంటనే ఎక్సయిజ్ శాఖ మంత్రికొల్లు రవీంద్రకు ఫోన్ చేసిచేప్పటం జరిగిందిఅని. తర్వాత ఎక్సయిజ్ సీఐ నందిగామ వారికి, విలేఖరికి కూడా జెప్పటం జరిగిందిఅని వడ్డెల్లి సాంబశివరావు ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షుడు తెలిపారు దీనిపై సమంధిత అధికారులు ఏవిదంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## సొంత ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం తీపి కబురు..!



**కొల్లిపర అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)**
గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవాలనుకుంటున్న లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఆంధ్రప్రదేశ్ కి 5 లక్షల గృహాలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం. ఈ విషయమై ఎంపీడీవో పి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం 2.0 అనే పథకాన్ని ఏప్రిల్ 2025 నుండి అమలులోకి తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా మన కొల్లిపర మండలంలో 404 గృహాల లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడం జరిగింది. ఇప్పుడు మరలా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొత్తం రాష్ట్రంలో ఐదు లక్షల గృహ నిర్మాణాలు నిర్మించే విధంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగినది. అందులో భాగంగా ఈ పథకానికి అమలు చేసుకోవడానికి, దరఖాస్తు గడువు పెంపును నవంబర్ 5 వ తేదీ 2025 వరకు కూడా మన రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకానికి సంబంధించి ఎవరైనా గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులు అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలనుకునే లబ్ధిదారులు ఉంటే వెంటనే గృహ నిర్మాణ కార్యాలయానికి వచ్చి వారిన...!

## రూ.20 లక్షల రూపాయలు విలువచేసే అమ్మవారి బంగారు ఆభరణాలు అపహరణ...!





**కొల్లిపర అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)**
మండల పరిధిలోని హనుమాన్ పాలెం లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కాశి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామి వారి , అమ్మ వారి బంగారు నగలు మాయమయ్యాయి. అమ్మవారికి సంబంధించిన వడ్రాణం, గాజులు, నల్లపూసలు, మంగళ సూత్రాలు, అరవంకె, ముక్కుపుడక, బొట్టు బొట్టు వంటి బంగారు నగలు మాయం చేసి వాటి స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు పెట్టినట్లు గ్రామస్తులు గుర్తించారు. ఆలయ అర్చకుడే ఈ దుస్థితికి పాల్పడినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బంగారు నగలు మాయమై వాటి స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు వచ్చిన విషయాన్ని గ్రామస్తులు ఆలయ ధర్మకర్త దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్త జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినారు, పోయిన బంగారం నగలు ఖరీదు సుమారు 20 లక్షల నుండి 25 లక్షల రూపాయల వరకు ఉండవచ్చని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా దాతలు భక్తితో అమ్మవారికి సమర్పించినటువంటి బంగారు నగలను దేవాలయానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## పాస్టర్ పై ఫోక్సో కేసు నమోదు...



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ**
కంచికచర్ల పట్టణంలో అంబేద్కర్ కాలనీకి చెందిన పాస్టర్ సుధీర్ కుమార్ పై ఫోక్సో కేసు నమోదు చేసిన కంచికచర్ల పోలీసులు.గత కొద్ది నెలల క్రితం చర్చికి ప్రార్థనకు వచ్చిన బాలికపట్ల అసభ్యకరంగా ప్రవర్తించి. అంతటితో ఆగకుండా పాస్టర్ బాలిక కనపడినప్పుడల్లా ఆమెను బెదిరిస్తూ,వేధింపులకు గురి చేయటంతో సదరు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పాస్టర్ సుధీర్ కుమార్ ను అరెస్టు చేసిన పోలీసులు.

## టార్పాలిన్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు..



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం**
కంచికచర్ల పట్టణంలో అధిక లోడుతో ,టార్పాలిన్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు.. లారీకి ఇసుక 20 టన్నుల మించకుండా రవాణా చేయాలి.. కానీ 45 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నారు..ఇన్ని టన్నుల రవాణా చేస్తుంటే సంబంధిత అధికారులు పట్టించు కోవాలి 45 టన్నుల ఇసుక లారీలు టార్పాలిన్ పట్టా లేకుండా పట్టణంలోకి వస్తుంటే,జరగరానిది ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత..ఇన్ని టన్నుల ఇసుక తరలిస్తుంటే సంబందించిన అధికారులు నిద్ర మత్తు వీడటం లేదు...!

## అన్నే లక్ష్మీరాజ్యంకు ఘన నివాళులు ...



**మంగళగిరి అక్టోబర్ 23 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి హాస్పటల్ రోడ్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ అన్నే సూర్యజీరావు సతీమణి శ్రీమతి లక్ష్మీరాజ్యం బుధవారం సాయంత్రం కన్ను మూసిన సంగతి విదితమే. గురువారం శ్రీమతి లక్ష్మీరాజ్యం మృతదేహాన్ని ఆమె నివాసంలో వివిధ రంగాల ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ ఆలూరి ప్రసాద్, అట్లూరి జయ పుష్ప కుమార్, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, డాక్టర్ సీతారామరెడ్డి, అన్నే సాంబశివరావు, నిమ్మగడ్డ రమేష్, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, అన్నే నందకిషోర్, శేషారావు, డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ఆలూరు విజయలక్ష్మి, రాయపాటి వెంకటేశ్వరరావు, అన్నే తారక రమేష్ తదితరులు ఆమె మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# రెవిన్యూ అంశాలు తహసిల్దార్ కు తెలిసి ఉండాలి



**గుంటూరు, అక్టోబరు 23లక్ష్యం ప్రతినిధి**
మండలంలో ప్రతీ రెవిన్యూ అంశం తహసిల్దార్ కు తెలిసి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. తెనాలి రెవిన్యూ డివిజన్ రెవిన్యూ అధికారుల సమావేశం గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవిన్యూ అంశాల పట్ల ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన అంశం పట్ల తహసీల్దార్లుపూర్తిబాధ్యతాయుతంగా ఉంటూ, ప్రతీ అంశం పట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సానుకూల దృక్పథంతో పని చేయాలని అన్నారు. నమ్మకంతో వస్తారు... నమ్మకంతో వెళ్ళాలి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలనికలెక్టర్అన్సరియాఆదేశించారు. సమస్యలపరిష్కారానికి ప్రజలు నమ్మకంతో వస్తారని, వారి సమస్యకు సానుకూలంగా స్పందించి పూర్తి శ్రద్ధ వహించి వారిలో నమ్మకం కలిగించాలని ఆదేశించారు. ప్రజలు అర్జీలు సమర్పించేటపుడే అవసరమైన ధృవీకరణ పత్రాలు ఉన్నవీ, లేనివి పరిశీలించి, అవసరమైతే వాటిని పొందుపరచాలని తెలియజేయాలని అన్నారు. సమస్యల పట్ల ముఖ్యంగా రెవిన్యూ సమస్యల పట్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురి కారాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మ్యుటేషన్ లో ఎటువంటి పిర్యాదులు ఉండరాదని అన్నారు. ఫారం 8లో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా పక్కాగా ముందస్తుగా ఇవ్వాలని చెప్పారు. వి.ఆర్.ఓ లు, సర్వేయర్లు గ్రామ సభల నిర్వహణలో సక్రమంగా చేపట్టే విధంగా పర్యవేక్షణ జరగాలని అన్నారు. ఐ.వి.ఆర్.ఎస్ లో మ్యుటేషన్ ల పట్ల ప్రజల స్పందన సైతంప్రభుత్వంకోరదంజరుగుతోందని, ప్రతికూల స్పందన ప్రజల నుండి రాకూడదని స్పష్టం చేశారు. అనవసరంగా దస్త్రాలు పదే పదే దీర్ఘకాలం నడవరాదని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, సబ్ కలెక్టర్ సంజన సిన్హా .

# భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం



**గుంటూరు అక్టోబర్ 23 లక్ష్యం ప్రతినిధి**
ఎడతెరిపి లేని భారీ వర్షాలతో నగర జీవనం అతులాకుతులమైంది. గురువారం ఉదయం నుండి ఏకధాటిగా ప్రారంభమైన వర్షం భారీగా పెరిగి, రోడ్లు జలమయమయ్యాయి. ప్రధాన రోడ్ల వెంబడి డ్రైన్లు పొంగి పొర్లాయి. రోడ్ల మార్జిన్లో చిరు వ్యాపారం చేసుకునే వీధి వ్యాపారులకు ఉపాధి కరువై వీధిన పడ్డారు. పలు కుడళ్ళలో నీరు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. ఉదయాన్నే పాఠశాలలకు ,కళాశాలకు వెళ్లే విద్యార్థులు ట్రాఫిక్ రద్దీలో చిక్కుకొని విలవిల లాడారు. అలాగే పాదచారులు రోడ్లపై తీవ్రయకట్లకు గురయ్యారు. మూడంవంతెనల సెంటర్, కంకర కుంట ఆర్ యు బి వద్ద నీరు నిలిచిపోవడంతో వాహనాలు నీళ్లల్లో చిక్కుకుపోయి ము మురాయించాయి. పలుచోట్ల శివారు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు డ్రైనేజీ నీరు చెరువులు తలపించాయి .రెక్కాడితే డొక్కాడని పేదల నివసించే మురికివాడల్లో రోడ్లు అధ్వాన్నమయ్యాయి. ఇంటి చుట్టూ అడుగున్నర లోతు నీరు ఆవరించడంతో బయటికి రాలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆగని వర్షంతో రోజువారి కూలీ పనులు చేసుకునే వారు సైతం ఇంట్లోనే ఉండాల్సి వచ్చింది .దాంతో పూటగడవడమే కష్టం అయిపోయింది. పీకల వాగు నిండి పొంగిపొర్లడంతో వాగు వెంబడి నివసిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు .వర్షపు నీరు డ్రైనేజీ నీరు తమ ఇళ్లను ఆవరించడంతో మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయంగా మోటార్ల ద్వారా నీటిని ఎప్పటికప్పుడు తోడి క్లియర్ చేస్తున్నప్పటికీ ఎడతెరిపిలేని వర్షంతో పరిస్థితి మళ్ళీ పునరావృతమవుతుంది. హెల్ప్ లైన్ నంబర్ ను కూడా కమిషనర్ ప్రకటించారు .24 గంటలు ఆయా కాలనీలో లోతట్టు ప్రాంత వాసులు వర్షంతో ఎటువంటి ఇబ్బందులు పడిన తమకు సమాచారం ఇస్తే రంగంలోకి దిగి పరిష్కరిస్తామని కమిషనర్ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు.

# నగరంలోని వర్షాల ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు అక్టోబర్ 23 లక్ష్యం ప్రతినిధి**
భారీ వర్షాలతో నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అధికారులు, సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్సరియాఆదేశించారు. గురువారం ఆమె నగరంలోని జలమయమైన ప్రధాన రోడ్లను పరిశీలించారు. అలాగే కంకరగుంట ఆర్ యు బి ,మూడు వంతెనలసెంటర్ల వద్ద నిలిచిపోయిన నీరుని పరిశీలించారు. నీరు నిలవకుండా తీసుకోవలసిన చర్యలను అధికారులకు దేశా నిర్దేశనం చేశారు. మూడు వంతెనల సెంట్రల్ వద్ద నీరు అడుగున్నర పైగా నిలిచిపోయివాహన రాకపోకలు నిలిచిపోవడాన్ని ఆమె గుర్తించారు. నిలిచిన నీటితో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడాన్ని ఆమె గమనించారు. ఎప్పటికప్పుడు నీరు తోడి వేసే విధంగా అదనపు మోటార్లను, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు .అలాగే నగరపాలక సంస్థ సిబ్బందితో పాటు ట్రాఫిక్ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు రాకపోకలు సజావుగా సాగించేలా విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్సారీ య ఆదేశించారు .లోతట్టు మురికివాడల ను కూడా కలెక్టర్ పరిశీలించారు. పీకల వాగు, ఇతరత్రా పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు మోటర్ల ద్వారా తోడి వేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం సహాయక చర్యలు అందించాలన్నారు. అవసరమైతే పునరవాస చర్యలను కూడా ముందుగానే తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులకు కలెక్టర్ సూచించారు. వర్షాలు ఉధృతం అవుతున్న నేపథ్యంలో ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు, ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్సారియా ఆదేశించారు.నీరు భారీగా నిలిచిన చోట డ్రైనులలో పూడిక తొలగింపునకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి కాలువల నుండి నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అన్సార్ రియాఆదేశించారు.

# ప్రజలకు అత్యవసరమైనమౌలికవసతులు కల్పించండి : మాజీమంత్రి ప్రత్తిపాటి




- **పట్టణాభివృద్ధిలో ఐటీసీ భాగస్వామ్యం ప్రజలకు మేలు చేస్తుంది.**
- **సీ.ఎస్.ఆర్ నిధులతో రోడ్ల విస్తరణ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ, వాణిజ్య సముదాయాల నిర్మాణంపై ఐటీసీ దృష్టి పెట్టాలి.**
- **పట్టణాభివృద్ధి సమీక్ష సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట అక్టోబర్ 23 లక్ష్యం న్యూస్**
పట్టణాబివృద్ధిలో భాగంగా పలు విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని, తాజాగా మంజూరైన డీ.ఎమ్.ఎఫ్, 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రజలకు అత్యవసరమైన మౌలిక వసతుల కల్పన చేపట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. పట్టణవ్యాప్తంగా మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై శాసనసభ్యులు ప్రత్తిపాటి కూటమినేతలతో కలిసి మున్సిపల్ సిబ్బంది, ఐటీసీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. డీ.ఎమ్.ఎఫ్ (డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్) రూ.2కోట్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.2కోట్లు మొత్తం రూ.4 కోట్లతో పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారుల్ని ప్రత్తిపాటి ఆదేశించారు. ఐ.టీ.సీ సంస్థ సీఎస్ అర్ నిధులతో పట్టణాభివృద్ధికి సహకరించాలని, మున్సిపల్ సిబ్బంది అందించిన ప్రతిపాదనలు పరిశీలించాలని ప్రత్తిపాటి కోరారు. పట్టణాభివృద్ధిలో ఐటీసీ భాగస్వామ్యం ప్రజలకు మేలు చేస్తుందన్న ఆయన, రోడ్ల వెడల్పు, డివైడర్ల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ, వాణిజ్య దుకాణ సముదాయాల నిర్మాణ పనుల్లో భాగస్వాములు కావాలని ఐటీసీ ప్రతినిధుల్ని కోరారు. కృష్ణ మహల్ సెంటర్ నుంచి ఏ.ఎం.జీ చెక్ పోస్ట్ వరకు మధ్యలో డివైడర్ నిర్మించి, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులు లేదా ఆక్రమణలో భాగంగా పట్టణపరిధిలో దుకాణాలు కోల్పోయిన వారికి వాణిజ్య సముదాయం నిర్మించడం గానీ చేపట్టాలని ప్రత్తిపాటి ఐటీసీ ప్రతినిధులకు సూచించారు. దుకాణాలు కోల్పోయి జీవనోపాధి కరువైన వారికి మున్సిపాలిటీలో నిర్మించే దుకాణాలు కేటాయించేలా డీపీఆర్ లు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలో జరిగే వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ప్రత్తిపాటి. పనులన్నీ ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. వర్షాల వల్ల కాస్త ఆలస్యం అవుతున్నాయని, త్వరలోనూ పూర్తిచేస్తామని అధికారులు చెప్పగా.. సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ నుంచి నరసరావుపేట రోడ్డువరకు ఉన్న బైపాస్ విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వీరముష్టి కాలనీలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని, శివారు ప్రాంతాల్లో రోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాలతీవ్రత దృష్ట్యా, కాలువలు.. రోడ్లపై ఎక్కడా చెత్తలేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, రోడ్లపైకి వర్షపునీరు రాకుండా చూడాలని, నిత్యం శానిటేషన్ చేపట్టాలని ప్రత్తిపాటి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. రోగాలు, అంటువ్యాధులు ప్రబలకుండా, దోమల బెడద లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, ఐటీసీ అధికారులు దీక్షితులు, వరప్రసాద్ (ఐటీసీ బాబు), టిపియస్ వెంకటేశ్వరావు, ఇంచార్జి సర్వేయర్ రాజేష్, మున్సిపల్ అధికారులు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావంతో స్తంభించిన జనజీవనం





**తెనాలి అక్టోబరు23(లక్ష్యంన్యూస్)**
బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడడంతో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తెనాలిలో వర్ష ప్రభావం జనజీవనంను స్తంభింపజేసింది.వ్యాపార కార్యకలాపాలు మందకొడిగా సాగాయి.ముసురు పట్టిన వాతావరణం,మరొకవైపు కురుస్తున్న వర్షంతో ఇంటి నుండి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి అత్యవసర నేపథ్యంలో తప్ప పౌరులు ఎవ్వరూ వర్షానికి బయటకు రాలేదు. అలాగే వర్తక వ్యాపార వర్గాలు కూడా వ్యాపారాలు లేక ఖాళీగా కనిపించాయి. ఇదే పరిస్థితి మరో కొద్దిరోజులు ఉండవచ్చని వాతావరణ అధికారులు తెలియజేస్తున్నారు. కాగా గురువారం ఉదయం 9 గంటలకు తెనాలి డివిజన్లో వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.
తాడేపల్లిలో ఆరు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా మంగళగిరి నాలుగు మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. ఇక దుగ్గిరాల్లో 60.2 మిల్లీమీటర్లు.. కొల్లిపరలో 30.4 మిల్లీమీటర్లు, తెనాలి 15.4 మిల్లీమీటర్లు, చేబ్రోలు 41, పొన్నూరు 21.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా కాకుమానులో 14.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మొత్తం మీద డివిజన్లో 193 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24-10-2025

# కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి







**కొల్లిపర అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)**

పిడపర్రు మరియు పిడపర్తి పాలెం : ఇకపై పార్టీ కార్యకర్తలకు తప్పకుండా మేలు జరుగుతుందని పార్టీ గ్రామ, వార్డు కమిటీల నియామకంలో భాగంగా మండల పరిధిలోని పిడపర్రు మరియు పిడపర్తి పాలెం గ్రామంలో నిన్న రాత్రి ముఖ్య నేతలు సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి మాట్లాడుతూ గతంలోలా కాకుండా పార్టీ తప్పకుండా ప్రతి కార్యకర్తను గుర్తించే పనిలో ఉందన్నారు. ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత ఐడి కార్డులు ఇస్తారని ప్రతి కార్యకర్త వివరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాష్ బోర్డులో ఉంటాయన్నారు. వైఎస్సార్సీపి గత 5 ఏళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించటం జరిగిందన్నారు. మండల, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను పటిష్టంగా నియమించి వారి ద్వారా గ్రామాల్లో సంక్షేమం అందించి పార్టీ బలోపేతం చేయటం జరుగుతుందన్నారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇప్పుడు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకే పరిపాలనలో నిర్ణయాధికారం ఉంటుందన్నారు. అన్ని గ్రామలలో పార్టీ సీనియర్ నాయకులు వారి గ్రామాల్లో సమర్థులతో కూడిన కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కమిటీలు పూర్తయిన తర్వాత కమిటీ సభ్యులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పరిశీలకులుగా ఆళ్ల శివ నాగిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్ప రెడ్డి, అబ్బర్వర్లు, ఆళ్ల నాగిరెడ్డి, అవుతూ నగేష్ రెడ్డి, మరియు అవుతూ పోతు రెడ్డి, వంగ సుధాకర్ రెడ్డి అవుతూ శేఖర్ రెడ్డి, అత్తలూరి రమేష్, గ్రామ సర్పంచ్ గుంటుపల్లి జమున పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి పుట్టినరోజు వేడుకలు

## ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ మాజీ మెంబర్ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో వేడుకలు







**చిలకలూరిపేట అక్టోబర్ 24 లక్ష్యం న్యూస్**

ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి పుట్టినరోజు వేడుకలు నరసరావుపేట సెంటర్‌లోని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) కౌన్సిల్ మాజీ మెంబర్ షేక్ మస్తాన్ వలి పాల్గొని, కేక్ కట్ చేసి షేక్ దరియావలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు, అభిమానులు పాల్గొన్నారు. వారు కూడా షేక్ దరియావలికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ జర్నలిజం రంగంలో దరియావలి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షేక్ దరియావలి మాట్లాడుతూ తన పుట్టినరోజు పాత్రికేయుల మధ్యలో జరుపుకోవటం చాలా గర్వంగా ఉందని, అదేవిధంగా గౌరవం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల చందు, కొండపాటి రమేష్, నాదెండ్ల సుందర బాబు, పెనుమల మనోహర్, రావిపాటి రాజా, నరసింహులు శ్రీకాంత్, బాలు నాయక్, కొనికి సాంబశివరావు, ఎస్ కే సిద్దిక్, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



**గిద్దలూరు అక్టోబరు23 (లక్ష్యం న్యూస్)**

గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో పాల్గొన్న ఆర్టీసీ డీ.ఎం ద్వారకా తిరుమలరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఎమ్మెల్యే ముత్తుముల తక్షణమే ఆర్టీసీ అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేసిన ఆర్టీసీ ఎం.డీ ద్వారకా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్టిసి ఎండి శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు గారు పేర్కొన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో రాష్ట్ర ఆర్టీసీ ఎం.డీ శ్రీ ద్వారకా తిరుమలరావు మరియు గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. మొదటగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి, డిపో ప్రాంగణంలో పూలమొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత వైసీపీ పాలకులు కేవలం తమ స్వార్థం కోసం ఆర్టీసీ విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులను నయవంచన చేశారని కార్మికుల ఖాతాల్లోని పిఎఫ్ నగదును సైతం కాచేశారన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనాయకుడు నారా లోకేష్ గార్లు నిత్యం కార్మికుల సంక్షేమం కోసమే శ్రమిస్తున్నారనన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోను గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చేశానని, ప్రస్తుతం గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ప్రయాణికులకు విశ్రాంతి, గదులు మరియు మరుగుదొడ్లు, ఆర్టీసీ కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎండీ గారిని కోరగా తక్షణమే స్పందించిన ఎండీ ద్వారకా తిరుమల రావు గారు గిద్దలూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు గిద్దలూరు ప్రజల తరుపున ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం సజావుగా సాగుతుందని, స్త్రీ శక్తి పథకం విజయంలో ఆర్టీసీ కార్మికులదే ప్రధాన పాత్ర అని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మందికి పదోన్నతులు లభిస్తున్నాయని, అందులో మన జోన్ లో 1964 మందికి పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ లో ఉన్న డీఏ లను విడుదల చేశామన్నారు.. గిద్దలూరు ఆర్టీసీ ముందుకు నడవటంలో డ్రైవర్, కండక్టర్లతో పాటు డిపోలోని గ్యారేజ్ కార్మికులు చాలా ప్రతిభ కలిగిన వారని, బస్సులు ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నడవాలంటే గ్యారేజ్ కార్మికుల కృషే అని అన్నారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, మౌళిక వసతుల కల్పన దిశగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంశా పత్రాలను అందచేశారు. ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులకు రైన్ కోట్లను అందచేశారు.. ఈ కార్యక్రమలో నెల్లూరు జోన్ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి, నెల్లూరు జోన్ ఈడీ రాజేంద్ర ప్రసాద్, ఆర్టీసీ ఈడీఓ అప్పలరాజు, ఈడీఈ చెంగల్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, ఆర్టీసీ ఇన్చార్జ్ డీఎం మౌనిక, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మరియు మరియు ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## పి ఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారిచే శిక్షణ కార్యక్రమం






**దెందులూరు, అక్టోబర్ 23:( లక్ష్యం)**

పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తి, సేవాగుణం, క్రమశిక్షణ పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర సమగ్ర శిక్ష పీఎం శ్రీపాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడానికి కృషి చేస్తున్నది. దానిలో భాగంగా ఏలూరు జిల్లాలోని 25 పాఠశాలలకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడం జరిగింది. దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం 23వ తేదీ నుండి ఐదు రోజులపాటు అనగా 27వ తేదీ వరకు నలుగురు స్కౌట్స్ నలుగురు గైడ్స్ విద్యార్థులకు పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించబడుచున్నది. ఈరోజు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఎం. వెంకటలక్ష్మమ్మ ఆదేశాలు అనుసరించి జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్ సారధ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ అధ్యక్షతన విద్యార్థులకు పెట్రోల్ లీడర్స్ శిక్షణ ప్రారంభించబడినది. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఏవీఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సేవాగుణంతో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ శిక్షణ పొందటానికి పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కలగజేయడం జరిగిందని, శిక్షణ సద్వినియోగం చేసుకుని విద్యార్థులు వారి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. సెక్రటరీ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా పిఎం శ్రీ పాఠశాలకు కలగజేసిన ఈ క్యాంపు ఉపయోగించుకుని విద్యార్థుల్లో దేశభక్తిని, మంచి అలవాట్లను పెంపొందించాలని విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిక్షణ అధికారులు డి.ప్రసాదు మరియు శ్రీమతి జె.ధనలక్ష్మి, ఏలూరు జిల్లా 25 పీఎంశ్రీ మొదటి విడత పాఠశాలల నుండి 31 మంది స్కౌట్ అండ్ గైడ్ ఉపాధ్యాయులు, 200 విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గవ్వ శ్రీనివాసరావు, ఎస్ వెంకటేశ్వరరావు, గణపతి నాగేశ్వరరావు , దుర్గారాణి, సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ నగర ప్రజలు అప్రమతంగా ఉండాలి- కమీషనర్



**మంగళగిరి అక్టోబర్ 23 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపద్యం లో ముందస్తు సమాచారం అందించేందుకు గాను నగర పాలక సంస్థ నుండి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్లు (7093912653, 08645- 295193 ) ఏర్పాటు చేసామని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమీషనర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనములు కూలే ప్రమాదం ఉంది మరియు కొండ చరియలు విరిగిపడే అవకాశము ఉన్నందువలన నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లవలసినది గాను .అదే విధంగా మీ ప్రాంతములలో ముంపుకు గురైన లేదా ప్రమాదకరమైన భవనములు, గోడలు, స్థంభాలు గుర్తించిన యెడల దగ్గరలో ఉన్న సచివాలయములో కాని, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్లు ఫోన్ చేసి ముందస్తు సమాచారం తెలిపిన యెడల తగు చర్యలు చేపట్టుట జరుగునని తెలియ చేయడమైనది. నగర ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వస్తాయన్నారు. ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు, టెస్టు హెల్త్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు,

# ముప్పాళ్ళ గ్రామాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు

## రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు..





**నందిగామ, గురువారం అక్టోబర్ 23లక్ష్యం న్యూస్**

నందిగామ నియోజకవర్గంలోని ముప్పాళ్ళ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇటీవల నందిగామ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముప్పాళ్ళ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సీఎం గారు ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ "దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన ముప్పాళ్ళ గ్రామానికి అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామ ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. అలాగే, ముప్పాళ్ళ గ్రామం అభివృద్ధిలో భాగంగా రోడ్లు, తాగునీటి సదుపాయాలు, శానిటేషన్, విద్యా మరియు ఆరోగ్య రంగాలలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసే పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ముప్పాళ్ళ గ్రామ ప్రజలు సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి నిర్ణయాన్ని హర్షిస్తూ, తమ గ్రామ అభివృద్ధి పట్ల చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు మాజీ సీఈఓ ఎల్. అబ్దుల్ ఖదీర్ పై అవినీతి ఆరోపణలు ౨ ప్రభుత్వం విచారణ ఆదేశాలు ఇచ్చి 6 నెలలు అయినా చర్యలు లేకపోవడం అనుమానాస్పదం....

### NDA ప్రభుత్వం అవినీతి అధికారులను కాపాడుతోందని.... ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలమూరు రఫీ తీవ్ర ఆరోపణలు..



**గుంటూరు అక్టోబర్ 23లక్ష్యం న్యూస్**

మాజీ సీఈఓ ఎల్. అబ్దుల్ ఖదీర్ తన పదవిని పూర్తిగా దుర్వినియోగం చేసి, తనకు తానే పదోన్నతి, జీతం పెంపు, ఆర్థిక లాభాల ఆదేశాలు జారీ చేసుకున్నారని, ఇది వక్ఫ్ చట్టానికి, సర్వీస్ రూల్స్ కు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని." ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలమూరు రఫీ తీవ్రంగా విమర్శించారు. 2016 మరియు 2017 సంవత్సరాల్లో జారీ చేసిన F.No.E4/14/2005-S తేదీలు 29-03-2016, 29-06-2017 ప్రొసీడింగ్స్‌లో వక్ఫ్ బోర్డు సీఈఓ హోదాలో స్వయంగా తన సంతకంతో తనకే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి ఇచ్చుకుని, జీతం పెంపు నిర్ణయాలు తీసుకున్నారని రఫీ ఆరోపించారు. పలు ఫిర్యాదుల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మెమో నెం.1983037/VIG/A1/2023 జారీ చేసి, విచారణకు Ch. శ్రీధర్, IAS, మైనారిటీ వెల్ఫేర్ కమిషనర్‌ను ఎంక్వైరీ ఆఫీసర్‌గా నియమించారని అయితే ఈ విచారణ ఇప్పటివరకు మొదలు కూడా పెట్టలేదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి 6 నెలలు అయినా ఇప్పటివరకు విచారణ మొదలు కాకపోవడానికి కారణాలు అర్థం కావడం లేదని ఆలమూరు రఫీ తెలిపారు. NDA కూటమి ప్రభుత్వం అవినీతి అధికారులను రక్షిస్తుందని ఆలమూరు రఫీ తీవ్రంగా ఆరోపించారు. మాజీ సీఈఓ ఎల్. అబ్దుల్ ఖదీర్ పై తక్షణ సస్పెన్షన్ విధించి, విచారణ త్వరితగతిన ప్రారంభించాలని, ఎల్. అబ్దుల్ ఖదీర్ సీఈఓ గా చేసిన సమయంలో ఆయన సంతకం చేసిన ప్రతి ఫైలును ఫుల్ అడిట్ జరపాలని ఆలమూరు రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇతని హయాంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఏసీబీ లేదా సీఐడీ విచారణ జరపాలని ఆలమూరు రఫీ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి వినతిపత్రం అందజేసిన వత్సవాయి మండల VOA లు



వత్సవాయి మండలంలోని గ్రామైక్య సంఘాల VOA లు ఈరోజు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల VOA ల కాలపరిమితి నిలిపివేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుతం ఫేషియల్ అటెండెన్స్ యాప్ కారణంగా ఫీల్డులో హాజరు నమోదు చేయడం కష్టంగా మారిందని వివరించారు. ఇక వెలుగు VOA లుగా దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు గౌరవ వేతనాన్ని 10,000/-కు పెంచాలని, తక్కువ జీతాలతో పనిచేయడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన వివిధ యాప్‌లను వాడటానికి తమ మొబైల్ ఫోన్లు సపోర్ట్ చేయకపోవడం వల్ల అధిక రీచార్జ్ ఖర్చులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ VOA లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వం తీసుకువస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దాకా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను" అని VOA లకు హామీ ఇచ్చారు.

# నర్సింగ్ విద్యార్థులకు శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించిన పెందుర్తి పోలీసులు





**పెందుర్తి లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 23.**

విశాఖపట్నం : పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ వి. చిన్నబాబు పెందుర్తి గవర్నమెంట్ హై స్కూల్‌లో, అలాగే ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ జిలానీ వేపగుంటలోని ఓర్టస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో విద్యార్థినులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత కోసం రూపొందించిన "శక్తి యాప్" గురించి విద్యార్థులకు వివరించి, ప్రమాదస్థితుల్లో ఈ యాప్ ఎలా వెంటనే సహాయం అందిస్తుందో అవగాహన కల్పించారు. అదనంగా, మహిళలు తమ భద్రతకు పాటించాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందే విధానాలు గురించి సూచనలు అందించారు. పోలీస్ శాఖ మహిళల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ముందుకు కూడా కొనసాగుతాయని తెలిపారు

# తెలుగుదేశం ఎస్సీ సెల్ నాయకులు విజయబాబును పరామర్శించిన ధూళిపాళ్ళ



**పెదకాకాని, అక్టోబర్ 23, లక్ష్యం న్యూస్ :**

పెదకాకాని గ్రామంలోని అంబేద్కర్ నగర్ కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎస్సీ సెల్ నాయకుడు చిరుమావిళ్ళ విజయ్ బాబు ఆరోగ్యం బాగోలేక హాస్పటల్లో చూపించుకోని ఇంటికి రాగా ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విజయబాబు ఇంటికి వెళ్లి అనారోగ్యంనకు గల కారణాలు తెలుసుకొని, ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, సీనియర్ నాయకులు దర్శి భాస్కరరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోయపాటి రామ్మోహన్, వార్డ్ నంబర్ ఆలపాటి ఉమామహేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు చిట్టిబాబు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దిలో పాల్గొనడం చాలా సంతోషం: టి అనిల్



**చెరుకుపల్లి అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్ )**

శివ స్వాముల 41 రోజుల సద్ది పీఠంలో మొదటిరోజు స్వాములకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు స్వామి స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి ఎస్సై టి అనిల్ పాల్గొని స్వాములకు సద్ది వడ్డించారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రేపల్లె మార్కెట్ డైరెక్టర్ వీరంకి సాంబశివరావు వీరంకి వెంకట శివ గూడవల్లి ఉపసర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు రాయన రాంబాబు రాయన కృష్ణారావు దాసరి వెంకటరత్నం కార్యక్రమం లో పాల్గొని ఆర్గనైజర్ వీరంకి వెంకట శివ స్వామి ని అభినందించారు.

# ఆధ్యాత్మికం.. ఆరోగ్యం-స్వామియే శరణమయ్యప్ప

## పోతునూరులో ఘనంగా అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం



**దెందులూరు, అక్టోబర్ 23:( లక్ష్యం)**

శీతల స్నానం తొలి నియమం. భూతల శయనం మలి నియమం"అంటూ స్వాములు అత్యంత కఠినమైన నియమ నిష్ఠలతో దైవంపై సంపూర్ణ విశ్వాసంతో స్వామివారిని కొలుస్తూ పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమంలో భాగంగా దాత శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ పోతునూరు వారు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా విచ్చేసి స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు, కొండా గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, బిల్లా వీర్రాజు, బుద్ధ సాంబశివరావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు తదితర స్వాములు ఉన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**పెదకాకాని, అక్టోబర్ 23, లక్ష్యం న్యూస్ :**

మండలం కేంద్రమైన పెదకాకాని గ్రామంలోని పాతూరు ఎస్టీ కాలనీలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సారధ్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంని గురువారం సాయంత్రం ఎస్టీ కాలనీలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సంతకాల సేకరణలో గ్రామంలోని ప్రజలు ఎంతో ఉత్సాహంతో సంతకాలు చేయడం జరుగుతుందని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ముడియాల మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తాడిపోయిన వేణుగోపాల్ , పెదకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర కృష్ణారెడ్డి , మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుంకర నర్సిరెడ్డి , వైసిపి నాయకులు యడ్లపల్లి రమేశ్, వాసిమల్ల నాగేశ్వరరావు, ఉసర్తి నాగేంద్రం, మేడ సాంబశివరావు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణం.. కల్తీ మద్యం ఘటనల్లో కర్త..కర్మ..క్రియ..జగనే : మాజీమంత్రి ప్రత్తిపాటి

- కూటమిప్రభుత్వం అమలుచేస్తున్న మద్యం పాలసీని పక్కరాష్ట్రాలు అధ్యయనం చేస్తుంటే.. జగన్ తప్పుపట్టడం హాస్యాస్పదం.
- తాడేపల్లి ప్యాలెస్ వద్ద దహనమైన ఫైళ్ల తాలూకా సీసీటీవీ పుటేజ్ ఎందుకు బహిర్గతం చేయలేదో జగన్ చెప్పాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 23 లక్ష్యం న్యూస్**

రాష్ట్రాన్ని ఆవహించిన మద్యం రాక్షసిని పెంచి పోషించింది జగన్..వైసీపీయే. తన స్వార్థం కోసం ఐదేళ్లలో ఏపీని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్... విషపూరిత మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి వందలమందిని పొట్టనపెట్టుకున్న జగన్.. కూటమిప్రభుత్వం ప్రజాహితంతో, పారదర్శకంగా అమలుచేస్తున్న మద్యం విధానాన్ని విమర్శించడం హాస్యాస్పదం.

**మద్యం విక్రయాల్లో పారదర్శకత, కల్తీమద్యం కట్టడి, బెల్టు షాపుల నియంత్రణ కోసమే ప్రభుత్వం యాప్ ప్రవేశపెట్టింది.**

పారదర్శక మద్యం పాలసీలో భాగంగానే కూటమిప్రభుత్వం కల్తీమద్యం గుర్తింపునకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ " ఏపీ టిఏటిఎస్" మరియు "ఎక్సైజ్ సురక్షా" అనే విశేష యాప్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్ ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే తయారీ సంస్థ, తయారీ తేదీ, సంస్థ లైసెన్స్ వివరాలు సమాచారం కనిపిస్తుంది. దీనివల్ల నాణ్యమైన, కల్తీ మద్యం మధ్య తేడాలను తేలిగ్గా



గుర్తించవచ్చు. మద్యం సరఫరాలో జరిగే అక్రమాలు..బెల్టు షాపుల విక్రయాలు గుర్తించి కట్టడి చేయడానికి యాప్ దోహదపడుతుంది. ఈ యాప్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేకచర్యలు చేపట్టింది. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల తనిఖీల్లో భాగంగా యాప్ పై మద్యపానప్రియులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ విధంగా జగన్ తన పాలనలో ప్రజారోగ్యాన్ని రక్షించేలా మద్యం అమ్మకాలు నిబద్ధతగా ఎందుకు జరపలేదో సమాధానం చెప్పాలి. క్విడ్ ప్రోకో.. సూట్ కేస్ కంపెనీలతో లక్షలకోట్లు దిగమింగిన ఆర్థిక నేరస్తుడికి.. మద్యం సీసాలపై ముద్రించే క్యూఆర్ కోడ్ లు మార్చడం చాలా చిన్నవిషయమనేది ప్రజల భావన తమ హయాంలో క్యూ ఆర్ కోడ్ లు స్కాన్ చేసే విధానం ప్రవేశపెట్టామని, నకిలీ మద్యం లేకుండా చేశామంటున్న జగన్ మాటలన్నీ పచ్చిబూటకాలే. డిస్టిలరీల్లోనే కల్తీమద్యం తయారుచేయించి హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించి, నేరుగా మద్యం దుకాణాలకు సరఫరా చేయించి. అధికధరకు అమ్మి, అమాయకుల్ని బలి తీసుకున్న పాపం జగన్ దే. సూట్ కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రోకో విధానాలతో లక్షలకోట్లు దిగమింగిన ఆర్థిక నేరస్తుడికి, మద్యం సీసాలపై ముద్రించే కోడ్ లు మార్చడం.... చాలా చిన్న విషయమని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని విషపూరిత మద్యం.. గంజాయి..డ్రగ్స్ కు కేరాఫ్ అడ్రస్ గా మారిస్తే.. చంద్రబాబు తన అనుభవం.%ా% సమర్థత.. విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి.. ప్రజాసంక్షేమంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిపే కృషి చేస్తున్నారు. 2019-24 మధ్య వెలుగుచూసిన మద్యం కుంభకోణం, ఇటీవలి కల్తీమద్యం ఘటనల్లో కర్త..కర్మ..క్రియ సర్వం జగన్ మోహన్ రెడ్డే. ఈ నిజం ప్రజలు గ్రహించారు కాబట్టే... మద్యం అమ్మకాల సొమ్ముతో మళ్లీ అధికారంలోకి రావాలన్న జగన్ కలల్ని కల్లలు చేసి శాశ్వతంగా ప్యాలెస్ లకు పరిమితం చేశారు. విషప్రచారం..విమర్శలతో చంద్రబాబు ప్రభుత్వ పనితీరుని తప్పుపట్టాలనే జగన్ కుటిల యత్నాలు.. వైసీపీ నేతల పన్నాగాలను ప్రజలు తప్పక ఛీ కొడతారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# నందిగామ నియోజకవర్గ వన సంరక్షణకేంద్ర దుస్థితిపట్టించుకోండి మహాప్రభో

**లక్ష్యం న్యూస్ నందిగామ**

ఉద్యానవన నర్సరీ శాఖ అనేది మొక్కలను పెంచడం, అభివృద్ధి చేయడం మరియు విక్రయించడం వంటి కార్యకలాపాలను పర్యవేక్షించే ఒక ప్రభుత్వ విభాగం. ఈ శాఖ నర్సరీల ద్వారా నాణ్యమైన పండ్ల చెట్ల మొక్కలు, ఇతర ఉద్యాన పంట మొక్కలను ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తుంది. ఇది ఉద్యాన పంటల ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించడం మరియు పరిశోధన చేయడం వంటి లక్ష్యాలతో పనిచేస్తుంది.

**ఉద్యానవన నర్సరీ శాఖ యొక్క ముఖ్య విధులు:**

మొక్కల ఉత్పత్తి: రైతులకు అవసరమైన పండ్ల, కూరగాగయల, పూల, మరియు ఇతర ఉద్యాన పంట మొక్కలను నర్సరీల ద్వారా ఉత్పత్తి చేస్తుంది.

**సాంకేతిక సహాయం:** సాగు పద్ధతులు, సస్యరక్షణ, పంటకోత అనంతర నిర్వహణ వంటి విషయాలలో రైతులకు సాంకేతిక సహాయం అందిస్తుంది.

పరిశోధన మరియు అభివృద్ధి: ఉద్యాన రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి మరియు పరిశోధన చేయడానికి కృషి చేస్తుంది.

ప్రోత్సాహం: ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడానికి వివిధ పథకాలను అమలు చేస్తుంది.

**నాణ్యతా ప్రమాణాలు:** నాణ్యమైన మొక్కలను అందించడం ద్వారా తోటల అభివృద్ధికి దోహదపడుతుంది. నర్సరీల రకాలుప్రభుత్వ నర్సరీలు: ఇవి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తాయి మరియు సాధారణంగా రైతులకు తక్కువ ధరకే మొక్కలను అందిస్తాయి. నందిగామ నియోజకవర్గం అటవీశాఖ కార్తీకవనం వన సంరక్షణ పేరుకే పరిమితంఐంది 2019 వరకు వివిధ రకాల ఔషధ, నీడనిచ్చే, పూల మొక్కలు అందులో పనిచేసేఉపాధి కూలీలతో కళకళ లాడుతూ నందిగామ నియోజకవర్గం మొత్తం మొక్కలను పంపిణి చేసే స్థాయి నుండి బీడునర్సరీగామారిపోయింది గత ప్రభుత్వం లో చెట్లను కంటికి కనపడకుండా చేశారు గతంలో ఈ వనం లో కార్తీక వన సమారాధనలు కూడజరిగేవి అలాంటి వనం ఈ



రోజు బీడుగా ఉండటాన్ని ఇక్కడ పనిచేసే వన రక్షకులు జిర్ణించుకో లేక పోతున్నారు ఇప్పటికయినా సమంధిత అధికారులు కన్నుతెరచి దీనిపై ద్రుష్టిపెట్టి మరల ఈ వనానికి పూర్వవైభవం తీసుకొస్తే ఇటు పర్యావరణం, అటు ఉపాధి కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని ఆశభావం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు

**లక్ష్యం న్యూస్ శ్రీశైలం:**

కార్తీక్ మాసం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను గురువారం నాడు పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగింది. అని ఆలయ అధికారులు తెలిపారు. దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రం హైకోర్టు న్యాయమూర్తి ఏవి రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్, కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించకపోవడం జరిగింది. దర్శించుకున్న ప్రముఖులు విడివిడిగా దర్శనార్థమై ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు




అనంతరం ముందుగా స్వామివారిని ఆ తర్వాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగింది అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద



23.10.2025 Temple Visit of Honble Justice Sri A.V. Reddy Garu, High court of Telangana

ఆశీర్వచన మండపంలో వీరికి పేద పండితులు ఆశీర్వచనం చేయగా అనంతరం శేష వస్త్రాలను ప్రసాదాలను జ్ఞాపికను ఈ ఓ అందజేయడం జరిగింది. అని ఆలయ అధికారులు తెలిపారు.

# విశాఖ నగరం లో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 23:**

నగర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 6వ జోన్ (గాజువాక) లోని 72, 74, 76, 86 వార్డులలో జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పేర్కొన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తరాంధ్రతో పాటు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. 72 వార్డు పరిధిలోని చిన్న గంట్యాడ, శ్రీనగర్ ప్రాంతాలలో సిసి రోడ్లు, సి సి కాలువలు, కల్వర్టులు నిర్మాణానికి, 74 వ వార్డు పరిధిలోని దయాల్ నగర్, అంబేద్కర్ కాలనీ, వియ్యపువానిపాలెం, పెద్ద కోరాడ, దల్లివానిపాలెం, టి జి ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు, సి సి



కాలువలు, కల్వర్టులు రిటర్నింగ్ వాల్స్ నిర్మాణానికి, 76 వార్డు పరిధిలోని నడిపూరు డైరీ కాలనీ, గాంధీనగర్, రిక్షా కాలనీ, పరిసరాల ప్రాంతాలలో వి ఆర్ సి సి కాలువలు, తారు రోడ్లు నిర్మాణానికి, 86వ వార్డు పరిధిలోని చిన్నయాతపాలెం, భారత నగర్, రిక్షా కాలనీ, కూర్మం పాలెం తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని, గాజువాకలోని అన్ని ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగా సుమారు రూ. 18.47 కోట్లతో గాజువాక జోన్ లోని 72, 74, 76, 86 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు.

# విశాఖలో నూతనంగా నిర్మించిన ట్రేడ్ యూనియన్ - కార్మికులకు అండగా ఉంటాం విశాఖ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ యూనియన్




**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 23.**

విశాఖపట్నం: విశాఖ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ యూనియన్ అనే ట్రేడ్ యూనియన్ ని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా గుత్తుల మధుబాబు బాధ్యత తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మధుబాబు నూతన కార్యవర్గం మాట్లాడుతూ మన జిల్లాలో రోజు వారి కూలి కార్మికుల కోసం వాళ్ళు పడుతున్న సమస్యలపై పోరాడేందుకు కార్మికుల హక్కులను అవగాహన కల్పించే విధంగా ,వాళ్లకు జరుగుతున్న అన్యాయం జీతభత్యాల సకాల వ్యవధిలో వాళ్లకి అందే విధంగా పోరాడి న్యాయం జరిగేలా చేసేందుకు ఒక లీగల్ సెల్ ,కార్మికుల అనారోగ్య సమస్య పాలైతే వారి కొరకు హెల్త్ మెడికల్ క్యాంపులు, స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ లేబర్ కి సంబంధించిన పథకాలు స్కీములు వాటిపై అవగాహన కల్పించి ప్రతి లేబర్ స్కీముని వాళ్లకి తెలిసే విధంగా అవగాహన కల్పించి లబ్దిదారులు కు పథకాలు అందేలా చేయడమే ఈ విశాఖ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ యూనియన్ ఎజెండా విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రతి కార్మికుడు మా యొక్క యూనియన్ లో మెంబర్షిప్ ఇప్పించి వాళ్ళ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా యూనియన్ సహకారం ఉంటుందని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులకు అందేలా చేయడం వాటికోసం అవగాహన కలిగేలా చేయడం మా యూనియన్ లక్ష్యం అని, యూనియన్లో మెంబర్షిప్ తీసుకున్న వారికి కలిగే ప్రయోజనాలు, కార్మికుల అవగాహన కోసం శిక్షణా ఉపయోగాలు తెలియజేశారు. అలాగే ఒక్క రూపాయి కూడా కార్మికుల నుండి తీసుకోకుండా ఉచితంగా మెంబర్షిప్ ఇవ్వడం జరుగుతుంది అని, మా యూనియన్ లో ఉన్నవాళ్లకి కలిగే ఉపయోగాలు సామాజిక భద్రతా పథకాలు సంఘం తరపున కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇస్తామని, ఈ బీమా పథకం సమగ్ర కవరేజ్ ఇవ్వగలదు అని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు: కార్మికుల హక్కుల కోసం పోరాడేలా న్యాయవాదుల బృందాన్ని నియమించి, ఉచిత న్యాయ సహాయం అందించనున్నాము అని, మరిన్ని కార్యక్రమాలు మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సహాయక కేంద్రాలు, కార్మిక పిల్లల విద్యకు స్కాలర్షిప్, ప్రభుత్వ పథకాలు అందేలా, ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు మా యూనియన్ ద్వారా జరుగుతాయి ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుత్తులు మధుబాబు ,కార్యవర్గం తెలియజేశారు.

# సేవాతత్పరుడు పోలిశెట్టి సేవలు అభినందనీయం

**- మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్**
**- పిచ్చయ్య జన్మదినం సందర్భంగా వస్త్రదానం, అన్నదానం**

**మాచర్ల:(లక్ష్యం న్యూస్)**
సేవాతత్పరుడు పోలిశెట్టి పిచ్చయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ కొనియాడారు. గురువారం పోలిశెట్టి పిచ్చయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బీఎస్ఆర్ కల్యాణ మండపంలో పేదలకు వస్త్రదానం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్ పాల్గొని పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ, పోలిశెట్టి పిచ్చయ్య గత 20 సంవత్సరాల నుంచి తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు వస్త్రదానం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఆయన సేవలు ఎంతో మందికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి లక్ష్మీ రాఘవమ్మ, డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ రమ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాంగా చెన్నకేశవరావు, బచ్చు రామ సుబ్బారావు, న్యాయవాది జల్లా నాగేశ్వరరావు సహా పలు సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా పిచ్చయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పిచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.



# విజయవాడ రీజియన్ స్థాయిలో సత్తా చాటిన డాక్ సేవక్ సురేష్



**దెందులూరు , అక్టోబర్ 23 (లక్ష్యం)**
ప్రణాళిక మరియు కృషితో ఎంతటి విజయన్నైనా సాధించవచ్చు అని విజయవాడ పోస్ట్ మాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి అన్నారు. దెందులూరు పోస్ట్ ఆఫీస్ డాక్ సేవక్ సురేష్ పోస్టల్ ఇన్సూరెన్స్ విభాగంలో విజయవాడ రీజియన్ లో మూడవ స్థానం సాధించి పోస్ట్ మాస్టర్ జనరల్ నుంచి అవార్డును పొందారు. ఈ సందర్భంగా సురేష్ ను పలువురు పోస్టల్ అధికారులు అభినందించారు.

# మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పదన్న

**- జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్**





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 23:**
బడి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పి ఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి ఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో క్వాలిటీ మరియు క్వాంటిటీ లలో అధికారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదన్నారు. ఎంపీడీవోలు, హెడ్మాస్టర్లు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. బీసీ, ఎస్సీ హాస్టల్లో మెనూ ప్రకారము విద్యార్థులకు భోజనం అందిస్తున్నది లేనిది తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వైద్యాధికారులు స్కూల్స్ ని తనిఖీ చేసి విద్యార్థులకు అవసరమైన ఐరన్ టాబ్లెట్స్ తో పాటు అవసరమైన వారికి ఇతర మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు స్థానిక పి హెచ్ సి వైద్యాధికారుల సమన్వయంతో విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని డిఎం సివిల్ సప్లై అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన వెజిటబుల్స్ సేకరించాలని, మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని తయారు చేసి పిల్లలకు అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే కోడిగుడ్లను మొదటి వారంలో నీలం రంగు స్టాంపును, రెండవ వారంలో పింకు రంగు స్టాంపును మూడవ వారంలో పచ్చ రంగు స్టాంపును నాలుగో వారంలో బ్రౌన్ కలర్ స్టాంపును వినియోగించాలన్నారు. బియ్యం, కూరగాయలు, ఇతర వస్తువులను నిలువ చేసే రూముల్లో పరిశుభ్రత పాటించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు ప్రతిరోజు అందిస్తున్న భోజన వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.జగదీశ్వరరావు, డి ఎస్ ఓ. భాస్కర రావు, పి డి., డి ఆర్ డి ఎ లక్ష్మీపతి, ఎఫ్ సి ఐ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాచర్లకు పెట్టుబడులేవి?'

**పరిశ్రమలు స్థాపించి ఫ్యాక్షన్ మచ్చను చెరిపెయ్యాలి: డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి**




**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**
గత కొద్ది నెలలుగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని వింటున్నాం,, దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నప్పటికీ, మాచర్ల నియోజకవర్గానికి మాత్రం ఒక్క పైసా పెట్టుబడి కూడా వస్తున్న దాఖలాలు కనపడట్లేదని, వినపడట్లేదని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన తర్వాత సీఎం చంద్రబాబు రెండోసారి మాచర్లకు వస్తున్నారని, ఈ సందర్భంగా మాచర్లకు పెట్టుబడులు తెచ్చి పరిశ్రమలు స్థాపించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాచర్లకు ఉన్న ఫ్యాక్షన్ మచ్చ పోవాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, దీనికి ముఖ్యమంత్రి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరావు, గాదె పుల్లారెడ్డి, జిల్లా కార్యదర్శులు రాగిడి బాబు, షేక్ బాబు, కిన్నెర అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఫార్మసీ కోర్సులు ప్రారంభోత్సవం





**నరసరావుపేట అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)**
నరసరావుపేటలోని శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో గురువారం ఫార్మసీ కోర్సులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్, ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, "ఫార్మసీ విద్యా రంగంలో నరసరావుపేట ప్రాంతం కొత్త మైలురాయిని చేరుకుంది. శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఫార్మసీ కోర్సుల ప్రారంభం ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను మరింత సమీపం చేస్తుంది. ఆరోగ్య రంగంలో ఫార్మసీ ఒక కీలకమైన శాఖ, మరియు ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యం సాధించి, సమాజానికి సేవ చేసే అవకాశం పొందుతారు," అని అన్నారు. అరవింద బాబు మాట్లాడుతూ "కళాశాల యాజమాన్యం చేపట్టిన ఈ చొరవ విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించడమే కాక, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అనుభవజ్ఞులైన బోధకులు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని పేర్కొన్నారు. కళాశాల అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ "మా కళాశాల ఎల్లప్పుడూ నాణ్యమైన విద్యను అందించడంలో ముందుంటుంది. ఫార్మసీ కోర్సుల ప్రవేశంతో విద్యార్థులకు కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి," అని తెలిపారు. సెక్రటరీ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్ కూడా ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం

**విశాఖలో 2వ మహా సభ**




**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి**
విశాఖపట్నం అక్టోబర్ 23: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి అని, అదనపు అప్ లు రద్దు చేయాలి అని, ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ లో ప్రభుత్వ ఉద్యోగులు అన్న పదాన్ని రద్దు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగ శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు (23 అక్టోబర్ ) జగదాంబ సిఐటియు ఆఫీసులో జరిగిన అంగన్వాడి యూనియన్ విశాఖ జిల్లా రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా నాగశేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు గడిచిన ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా ప్రభుత్వం తీవ్ర ఆర్థిక దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం రెండూ కూడా అంగన్వాడీ పథకాన్ని ప్రజల్లో గొప్పగా చెబుతూ, దాంట్లో పనిచేస్తున్న అంగన్వాడీలకు మాత్రం తీరని అన్యాయం చేస్తున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో వేతనాల పెంపుదల కోసం పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటం దేశానికి ఆద.

# హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ప్రమాణ స్వీకారం.



**చిలకలూరిపేట అక్టోబర్ 23 లక్ష్యం న్యూస్**
నియోజకవర్గ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. దేవాలయాల రక్షణ, గో సంరక్షణ ధర్మరక్షణ సనాతన ధర్మాన్ని కాపాడుతామని కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొత్తూరి రంగరాజు, రాష్ట్ర కార్యదర్శి మువ్వల మనోజ్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు వరికూటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణ కమిటీ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు ఇంటూరి కోటి రామ్మూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి అద్దేపల్లి బాలసుబ్రమణ్యం ఉపాధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ,పొత్తూరి గంగారావు మాచర్ల శ్రీనివాసరావు గుడిపాటి బాల గురునాథ గుప్తా, పాలపర్తి శ్రీనివాసరావు గోలి రాము సాంబయ్య సింగిరేసు పోలయ్య రావికిందిరామకృష్ణ , విశ్వహిందూ పరిషత్ విప్పల కృష్ణవేణి, ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ సంఘ్ సీతారామాంజనేయులు మల్లెల శివ నాగేశ్వరరావు చల్లా విజయ్ కుమార్, శ్యామ్మోహన్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సొంతిల్లు - కూటమి ప్రభుత్వం లక్ష్యం



**నరసరావుపేటలో 217 టిట్కో గృహాల స్వాధీనం**
పండుగలాగా టిక్కో గృహాల పంపిణీ
అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నరసరావుపేట నియోజకవర్గం
ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**నరసరావుపేట అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని 217 టిట్కో గృహాలను లబ్ధిదారులకు స్వాధీనం చేసే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంలో తన నిబద్ధతను ప్రదర్శించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం టిట్కో గృహాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి, లబ్ధిదారుల పేర్లను మార్చడం వంటి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. "ఉమ్మడి కూటమి ప్రభుత్వం గడిచిన 16 నెలల్లో టిట్కో గృహ సముదాయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దింది. సీసీ రోడ్లు, సబ్‌స్టేషన్, డ్రైనేజీ, మరియు పరిశుభ్రత వంటి సౌకర్యాలను కల్పించాము. గతంలో అసాంఘిక శక్తులకు నిలయంగా ఉన్న ఈ గృహాలను నివాసయోగ్యంగా మార్చాము," అని ఆయన తెలిపారు. నవంబర్ 2025లో మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామని, కోర్టు కేసుల్లో ఉన్న 270 గృహాల విషయంలో కూడా త్వరలోనే పరిష్కారం చూపి వాటిని స్వాధీనం చేస్తామని హామీ ఇచ్చారు. "ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారు," అని ఆయన పేర్కొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధిలో విజన్ 2047**
రాష్ట్రంలో సాంకేతిక మరియు పారిశ్రామిక అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను హైలైట్ చేశారు. "విజన్ 2047లో భాగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాము అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు . విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు దీనికి ఒక ఉదాహరణ," అని ఆయన తెలిపారు. అలాగే, సూపర్ జీఎస్టీ మరియు సూపర్ సేవింగ్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని, నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు.

**జేఎన్టీయూ కళాశాల అభివృద్ధి**
నరసరావుపేటలోని జేఎన్టీయూ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలతో సహా కళాశాలను సమగ్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. "మా లక్ష్యం నియోజకవర్గ ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధిని అందించడం," అని ఆయన పునరుద్ఘాటించారు.

**జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ప్రశంస**
పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృషి ఫలితంగానే టిట్కో గృహాల స్వాధీన కార్యక్రమం విజయవంతమైందని కొనియాడారు. "ప్రతి కుటుంబానికి సొంతిల్లు అనే ఆకాంక్షతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు లబ్ధిదారులకు గొప్ప వరంగా నిలుస్తుంది. నరసరావుపేటలో నిర్మించిన టిట్కో గృహాలు రాష్ట్రంలోని ఇతర గృహ సముదాయాల కంటే సౌకర్యవంతంగా ఉన్నాయి," అని ఆమె అన్నారు. ప్రభుత్వం తరపున ఈ గృహ సముదాయాల వద్ద ప్రతిరోజు పోలీస్ పెట్రోలింగ్, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ, మున్సిపల్ కమిషనర్, ఉమ్మడి కూటమి నేతలైన కపిలవాయి విజయ్ కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, గూడూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. టిట్కో గృహాల స్వాధీన కార్యక్రమం ద్వారా పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడంతో పాటు, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.

# పుట్టినరోజు వేడుకకు హాజరైన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు



**చిలకలూరిపేట అక్టోబర్ 23 లక్ష్యం న్యూస్**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు -డాక్టర్ అనితల మనుమడు (కనపర్తి విష్ణువర్ధన్ - డాక్టర్ రమ్యల కుమారుడి) రెండవ పుట్టినరోజు వేడుకలు గుంటూరు నగరంలోని శుభం కన్వెన్షన్ సెంటర్ లో జరుగుచుండగా, ఆ వేడుకలకు హాజరైన శాసనసభ చీఫ్ విప్ ,వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ,శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, మాజీ శాసనసభ్యులు, జిడిసిసిబి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావుచిరంజీవి శ్రీయాన్ ను ఆశీర్వదించరు. ఈ వేడుకలో వారి వెంట మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ,మామిళ్ళపల్లి పోతురాజు , మామిళ్ళపల్లి కోటేశ్వరరావు , మలినేని సీతారామయ్య , మక్కెన భాస్కరరావు తదితరులున్నారు.

## మండలంలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ప్రారంభం





**యడ్లపాడు అక్టోబర్ 23 లక్ష్యం న్యూస్**


మండల పరిధిలో 0 నుండి 6 సంవత్సరాల లోపు ఆధార్ కార్డు లేని పిల్లలకు, అలాగే 6 నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులకు నూతన ఆధార్ కార్డులు జారీ చేయడం, ఇంకా హైస్కూల్ మరియు ఇతర విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న మండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ ( ఎం బి యు) వంటి సేవలను పూర్తిచేయడానికి ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి హేమలత దేవి అన్నారు.ఈ ప్రత్యేక శిబిరాలు అక్టోబర్ 23 నుండి 30వ తేదీ వరకు నారాయణ స్కూల్ మరియు సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రాంగణాల్లో కొనసాగనున్నాయి. ఆధార్ సంబంధిత అన్ని సేవలు ఈ శిబిరాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాలాది గ్రామ డిజిటల్ అసిస్టెంట్ షేక్ రఫీ, చంగీస్ ఖాన్ పేట డిజిటల్ అసిస్టెంట్ డి. సుధాకర్ పాల్గొననున్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన నిరసన ర్యాలీ నీ జయప్రదం చేయండి



### ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పప్పు బెల్లాల్లా అమ్ముకుంటున్న కూటమి ప్రభుత్వం

### జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట అక్టోబర్ 23 (లక్ష్యం న్యూస్)::**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 28వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ పోస్టర్ ను పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఈరోజు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా కమిటీల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలకు అనుమతి తీసుకొచ్చి ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు" మా దగ్గర మెడికల్ కాలేజీలు నిర్మించడానికి డబ్బులు లేవు మేము కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటామని" ఏరోజైతే అన్నాడో అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఉద్యమం చేయటం జరుగుతుంది, దీనిలో భాగంగా ఇప్పటికే జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున జరుగుతుందని, ఈనెల 28వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోనూ మరియు అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున ఈ ర్యాలీ ఈ హాజరు కావాలని, ఈ ర్యాలీ కార్యక్రమాలకు అనుమతి లేదు కేసులు పెడతాం అని ఎవరు అన్నా భయపడేది లేదని, ఈ ర్యాలీ కార్యక్రమం అనుమతి ఉన్నా లేకపోయినా నిర్వహించి తీరుతాం ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు , కార్యకర్తలు మరియు ప్రజలందరూ పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా,అచ్చి శివకోటి, నిడమానూరి సురేంద్ర, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల శివారెడ్డి, కనకా పుల్లారెడ్డి,ఎన్ కే ఆంజనేయులు, ఉప్పుతోళ్ల వేణు,జిల్లా కమిటీ నాయకులు యస్,సుజాత పాల్,గుజ్జర్ల పూడి ఆకాష్,గెల్లి బ్రహ్మారెడ్డి, గెల్లి చిన్న కోటిరెడ్డి,నేలటూరి సురేష్ ,మూరె రవీంద్రారెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ రెహమాన్, మరిపూడి రాంబాబు,కోటపాటి మనింద్రారెడ్డి,పలువురు రాష్ట్ర మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సొంత సామాజికవర్గంలోనే తప్పుతున్న పట్టు!

**ఏలూరు, అక్టోబరు 24, లక్ష్యం న్యూస్**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ నీతి నిజాయితీల పట్ల ఎవరికీ అనుమానం లేదు. అదే సమయంలో ఆయన మౌనం కూడా పార్టీని డ్యామేజీ చేస్తుందంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల విషయాల్లో కానీ, కొన్ని సంఘటనలపై కానీ పవన్ కల్యాణ్ సరైన రీతిలో స్పందించకుండా సైలెంట్ గా ఉండటం ప్రధానంగా జనసేన పార్టీ నేతలు, క్యాడర్ లోనూ అంతకంటే ముఖ్యంగా కాపు సామాజికవర్గంలోనూ అసంతృప్తి ఉంది. ప్రశ్నిస్తానని పార్టీని పెట్టిన పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయారన్న అభిప్రాయం ఎక్కువ మంది కాపు సంఘాల నేతలు కూడా వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో పవన్ వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టులు పెడుతున్నారు.. కానీ పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయన భాగస్వామి. ఆయనే ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అదే సమయంలో కొన్ని కేసులకు సంబంధించి ప్రభావం చూపే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం అంతర్గత సంభాషణల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంత బాగా లేవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కువగా అత్యాచారాలు, హత్యలు

# పడక గదిలో సీసీ కెమెరాలు...

**తిరుపతి, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

ఒక మనిషిని గెలవాలంటే నేరుగా తలపడాలి. యుద్ధక్షేత్రంలో ప్రత్యర్థిని ఓడించాలంటే ముందుగా మన సత్తా ఏమిటో చూపించాలి. అలాకాకుండా వెన్నుపోటు పొడిచి.. దొడ్డి దారి ప్రణాళికలు రూపొందిస్తే దానిని యుద్ధ రీతి అనరు. ఇటువంటి విధానాన్ని అమలు చేసిన ఓ రాజకీయ నాయకుడు ఇప్పుడు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. విపరీతమైన విమర్శలను చవిచూస్తున్నాడు. తట్టుకోలేక రాష్ట్రానికి దూరంగా ఉంటున్నాడు.ఆ రాజకీయ నాయకుడికి బలమైన నేపథ్యం ఉంది. ఆయన తండ్రి మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆ నాయకుడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ అధికారంలో ఉంది. ఆ నియోజకవర్గ ప్రజలు దీవించారు కాబట్టి ఆయన ఎమ్మెల్యే అయ్యారు. మరోసారి ఆయన గెలవాలంటే గొప్ప పనులు చేయాలి. ప్రజల మనసులో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలి. అవసరమైతే తనకు శత్రుత్వం అనేది లేకుండా.. ప్రత్యర్థి అనే వ్యక్తి ఉండకుండా చూసుకోవాలి. ఇవన్నీ జరగాలంటే ముందుగా ఆ రాజకీయ నాయకుడిలో మంచితనం ఉండాలి. కానీ ఎమ్మెల్యే గా గెలిచిన ఆ నాయకుడిలో మంచితనం అనేది లేకుండా పోయింది. ముంచేతనం అనేది పెరిగిపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా తనకు ప్రత్యర్థిగా ఉన్న ఒక మహిళపై పైశాచికత్వాన్ని ప్రదర్శించిన తీరు ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారింది.ఆమె ఉన్నత విద్యావంతురాలు. తన నియోజకవర్గానికి సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చారు. అంతేకాదు సేవా కార్యక్రమాలు కూడా విస్తృతంగా చేశారు. డబ్బు కూడా భారీగా ఖర్చు పెట్టారు. ఆమె భర్త కూడా ఇందుకు సహకరించారు. అయితే ఆమెకే టికెట్ అనుకుంటున్న క్రమంలో.. ఊహించిన విధంగా పొత్తు ఏర్పడింది.. దీంతో ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ పొత్తు ధర్మంలో భాగంగా భాగస్వామ్య పార్టీకి సపోర్టు ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఆమెకు ఎమ్మెల్యే యోగ్యం దక్కలేదు. సరే తమతో పొత్తు కుదుర్చుకున్న పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచారని.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని ఆమె గొప్పగా చెప్పుకుంది. అంతేకాదు అధికారంలోకి తమ పార్టీ భాగస్వామిగా ఉన్న సమూహం రావడంతో ఆనందపడింది. కానీ ఇక్కడే ఆమె ఆనందం ఆవిరైంది. దానికి ప్రధాన కారణం ఆ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నే.ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆ నాయకుడి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి తనకు రాజకీయ శత్రుత్వం ఉండకూడదని ఆయన భావించాడు. అందువల్లే తమ సమూహంలో ఉన్న పార్టీకి సంబంధించిన నాయకురాలికి అసలు రాజకీయ జీవితంలో లేకుండా చేయాలని అనుకున్నాడు. ఆమె దగ్గర పని చేస్తున్న ఒక వ్యక్తిని దగ్గరికి తీసుకున్నాడు. డబ్బు ఆశ చూపించాడు. అయితే ఆ నాయకురాలికి మరొక వ్యక్తితో సంబంధం ఉండేది. ఇదే అదునుగా భావించిన ఆ ఎమ్మెల్యే ఆ నాయకురాలి వద్ద పనిచేస్తున్న వ్యక్తితో చేయకూడని కార్యక్రమాలు చేయించాడు. ఆ నాయకురాలు పడకగదిలో సీసీ కెమెరాలు పెట్టించాడు.. దీంతో ఆ నాయకురాలు తన ప్రియుడితో సాగించే సరసాలు అందులో రికార్డ్ అయ్యాయి. ఈ వీడియోలు మొత్తం కూడా ఆ వ్యక్తి సదరు ఎమ్మెల్యేకు పంపించాడు. ఆ వీడియోలను అడ్డం పెట్టుకొని సదరు నాయకురాలిని బెదిరించేందుకు ఆ ఎమ్మెల్యే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. కానీ ఇంతలోనే ఆ నాయకురాలు తన వద్ద పనిచేసే వ్యక్తి వీడియోలు పంపిస్తుండగా చూసింది.. ఆ తర్వాత ఈ విషయాన్ని తన భర్తకు వేరే విధంగా చెప్పింది. దీంతో ఆమె భర్త.. తన అనుచరులతో కలిసి ఓ ప్రణాళిక రూపొందించాడు. అంతేకాదు తమ వద్ద పనిచేస్తున్న ఆ వ్యక్తిని అంతం చేశాడు. ఈ వ్యవహారంలో అతడు ప్రస్తుతం జైల్లో ఉంటున్నాడు. ఆవుల మంద పోట్లాడుకుంటే దూడల కాళ్ళు విరిగినట్టు.. ఎమ్మెల్యే, ఓ నాయకురాలు మధ్య ఏర్పడిన వివాదం చివరికి ఒక మనిషి ప్రాణం పోవడానికి కారణమైంది. అతని కుటుంబాన్ని దిక్కులేని వాళ్ళను చేసింది. అందుకే సాధ్యమైనంతవరకు పెద్దల వ్యవహారాలలో వేలు పెట్టకపోవడమే మంచిది.

## ఆస్ట్రేలియాకు ఆక్వా ప్రొడక్ట్స్

**విజయవాడ, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు చెబితేనే ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. పన్నులు పెంచి ప్రపంచ దేశాలను కోలుకోలేని దెబ్బతీశారు. ఆ దేశానికి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వస్తువుల పై భారీగా సుంకం పెంచి ప్రపంచంలో చాలా దేశాలను ఇబ్బంది పెట్టారు. అందులో బాధిత దేశంగా ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. అక్కడ పెంచిన సుంకాలతో మన దేశంపై పెద్ద ప్రభావమే పడుతోంది. ముఖ్యంగా ఆక్వారంగం కష్టాల్లో పడింది. రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీ మంత్రి నారా లోకేష్ చతురతతో వ్యవహరించారు. అమెరికా ద్వారా జరిగిన నష్టాన్ని ఆస్ట్రేలియాతో బత్తి చేయడంలో లోకేష్ సక్సెస్ అయ్యారు. ఇది నిజంగా ఏపీలోని ఆక్వారంగానికి ఉపశమనం కలిగించే విషయమే.

అగ్రరాజ్యం అమెరికాకు ఏపీ నుంచి ఆక్వా ఉత్పత్తులుఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మొత్తం 100% ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికాకే తరలిస్తుంటారు. అయితే ఆక్వాపై అమెరికాలో సుంకాలు పెంచడంతో.. ఏపీలో వాటికి సంబంధించిన ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆక్వాతో పాటు పదిరకాల అనుబంధ రంగాలపై కూడా ఇది ప్రభావం చూపింది. ఒక్కసారిగా రొయ్యల ధరలు సైతం పతనం అయ్యాయి. వాస్తవానికి మన రొయ్యలు జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే అమెరికాకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తులపై సుంకం విధించడంతో అక్కడ డోర్ క్లోజ్ చేసినట్లు అయింది. దీంతో దేశీయ మార్కెట్ రంగంపై ఏపీ ఆక్వా ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు జపాన్ తో పాటు చైనాకు పరిమిత స్థాయిలోనే ఎగుమతులు అవుతున్నాయి. ఇటువంటి సమయంలో ఆస్ట్రేలియా ఏపీ ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం. దీని వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆస్ట్రేలియా ఆక్వారంగా అధికారులు, ప్రతినిధులు తో సమావేశం అయిన లోకేష్ వారిని ఒప్పించగలిగారు.ఆస్ట్రేలియా గతంలో భారత్ నుంచి రొయ్యలను దిగుమతి చేసుకునేది. అయితే వైట్ స్పాట్ వైరస్ రొయ్యలు కావడంతో భారత్ నుంచి దిగుమతులను రద్దు చేసుకుంది. అప్పటినుంచి మన రొయ్యలపై ఆస్ట్రేలియాలో నిషేధం కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీ ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమత్తుల అంశంపై వారితో చర్చించారు. ఏపీలో ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. 2027 అక్టోబర్ 20 వరకు భారతీయ రొయ్యలను ఆస్ట్రేలియా దిగుమతి చేసుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు అక్కడి ప్రతినిధులు ఆమోదం తెలిపిన డాక్యుమెంట్లను జతచేస్తూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఏ ఏ రకాల రొయ్యలు? ఎంత ధరకు దిగుమతి చేసుకుంటారు? అన్న వివరాలను ఆ పత్రాలలో ప్రస్తావించారు.నారా లోకేష్ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.' భారతదేశ నుంచి ఆస్ట్రేలియాకు రొయ్యల ఎగుమతుల్లో ఒక పెద్ద అడ్డంకి తొలగిపోయింది. గతంలో



తెల్ల మచ్చ వైరస్ ఉన్న రొయ్యలను తొక్క తీయకుండా ఆస్ట్రేలియా దిగుమతి చేసుకోలేదు. కానీ ఇప్పుడు భారత్ నుంచి వచ్చే ఆ రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా అనుమతి ఇచ్చింది. ఈ విజయం వెనుక భారత్, ఆస్ట్రేలియా ప్రభుత్వాల కృషి ఎంతో ఉంది. వారికి నా కృతజ్ఞతలు. ఒకే మార్కెట్ పై ఆధారపడకుండా.. కొత్త మార్కెట్లను ఓపెన్ చేయడం చాలా ముఖ్యం ' అన్నారు మంత్రి నారా లోకేష్. వాస్తవానికి ఆస్ట్రేలియాతో పాటు సౌదీ అరేబియాలో మన రొయ్యలకు గిరాకీ ఉంది. అయితే తాజాగా ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకారం తెలపడంతో సుమారు 8వేల కంటైనర్ల రొయ్యలను ఎగుమతి చేసే అవకాశం ఉంది. అమెరికాతో సమానమైన ధర లభిస్తుందని తెలుస్తోంది. మొత్తానికైతే ట్రంప్ కొట్టిన దెబ్బను ఆస్ట్రేలియాతో భర్తీ చేశారు మంత్రి నారా లోకేష్.

## ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించండి

**ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్):**

విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్ కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్ పై కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది. విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి (ఆర్ & డి) కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సర్క్యులర్ ఎకానమీకి చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండి. ఏపీలోని ఈవెంట్ మేనేజ్ మెంట్ నిపుణులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టండి. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్, హాకీ వంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించండి. స్పోర్ట్స్ సైన్స్ పై ఏపీ-విక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం గవర్నెన్స్ (ఆల్పైన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్ లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియా సంస్థల ద్వారా అడ్వెంచర్ గైడ్స్/ రేంజర్ల సర్టిఫికేషన్, నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీలో యువతకు గ్రీన్ జాబ్స్ పై స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# భక్తి, ప్రేమ, వెలుగుల పండుగ

### - హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో

ఘనంగా గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం

**హైదరాబాద్ లక్ష్యం న్యూస్**

బంజారాహిల్స్ లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో గురువారం నాడు శ్రీ గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, భజనలు, కీర్తనలు, దీపాల వెలుగులతో వైభవంగా అలంకరించారు. మరోవైపు ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అద్భుతమైన గోవర్ధన పర్వత ప్రతిరూపం భక్తులను అమితంగా ఆకట్టుకుంది.

ఇందులో భాగంగా స్వామివారికి 56 రకాల ఫలహారాలు – మిఠాయిలు, వంటకాలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలతో కూడిన అన్నకూట సమర్పణను భక్తిపూర్వకంగా నివేదించారు. ఉదయం కార్యక్రమాలు ఆలయ గోశాలలో గోపూజతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆవులు, దూడలకు శ్రీకృష్ణ ప్రసాదాన్ని సమర్పించారు. గోవర్ధన పర్వత ప్రతిరూపం ఆవిష్కరణ జరిగింది. ఆ తర్వాత అన్నకూట మహోత్సవంలో భాగంగా అనేక రకాల నైవేద్యాలు సమర్పించి, అనంతరం భక్తులు గోవర్ధన పర్వతం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.హరేకృష్ణ మూవ్మెంట్, హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ సత్య గౌర చంద్రదాస ప్రభూజీ గోవర్ధన లీలల ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి ప్రసంగించారు.×ఇంద్రుడి ఆగ్రహం నుంచి బృందావన వాసులను రక్షించేందుకు దేవాధిదేవుడైన కృష్ణ పరమాత్ముడు, గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన సంఘటన, భక్తుల పట్ల భగవంతుడికి ఉన్న అపారమైన కరుణకు ప్రతీక అని ప్రభూజీ ప్రవచించారు. గొవర్ధనగిరిని ఆరాధించిన వారికి ఆరోగ్యం, సంపద, శాంతి మరియు శ్రేయస్సు తప్పక కలుగుతాయని ప్రభూజీ అన్నారు.

## వైకాపా హయంలో ఏరులై పారిన నకిలీ మద్యం

**ఏలూరు లక్ష్యం న్యూస్**

నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను తీసుకువచ్చినట్లు చింతలపూడి శాసనసభ్యులు సొంగా. రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటని అన్నారు.గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించిందని, దానిని లీగలైజ్ చేసిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించిందని చెప్పారు.గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం, ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేదని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారిందని అన్నారు.గత పాలకులు అన్ని వాళ్ల సొంత బ్రాండ్లనే లీగల్ చేశారని, ట్రాన్స్పోర్ట్ కూడా సొంత వాళ్లకు ఇచ్చారని, ఇల్లీగల్ నేర సామ్రాజ్యం ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పుడు దానిని పూర్తిగా కంట్రోల్లో ముఖ్యమంత్రి పెట్టరాని అన్నారు. రాష్ట్రంలో బెస్ట్ మద్యం పాలసీ తీసుకువచ్చారని,నాణ్యమై మందుని సరసమైన ధరలకు అందిస్తున్నారని తెలిపారు. మద్యం బాటిల్ మీద క్యూఆర్ కోడ్ స్కానింగ్ ఉంటుందని, దానిపై స్కానింగ్ చేస్తే, మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి అని తెలిపారు.గత ప్రభుత్వ హయంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మందు తాగి 27 మంది చనిపోయారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను ఎవరు పట్టించుకోరని అన్నారు. ఈ కార్యక్రవ ంలో కూటమి నాయకులు మాటూరి. వెంకటరామయ్య, గుత్త. వెంకటేశ్వరరావు,ఇసుక శీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24-10-2025

# కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలి

## పీహెచ్ సీ శానిటేషన్ వర్కర్ల ఆందోళన

**అరకులోయ లక్ష్యం న్యూస్**

అల్లూరి జిల్లా అరకులోయ మండలం అరకులోయ సిహెచ్ సి లో పనిచేస్తున్న 39 మంది శానిటేషన్ వర్కర్స్ తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు చేస్తున్న సమ్మె విజయవంతం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సంపూర్ణ మద్దతు తెలిసారు కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయడం కోసం కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సరైనది కాదు అలాగే 2024 నవంబర్ నెలలో విడుదల చేసిన జీవో ప్రకారం 18600 వేతనాలు చెల్లించాలని కొత్తగా జ్వాయిన్ అయినా శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్ ఇవ్వాలని టెండర్స్ విధానం రద్దు చేయాలని డ్యూటీ షార్ట్ ఇవ్వాలని జాతీయ సెలవులు వర్తింప చేయాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని కార్మికులకు రెస్ట్ రూమ్ కేటాయించాలని అదనపు పనులు చేయించరాదని షిఫ్ట్ డ్యూటీ కేటాయించాలని సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు శ్రమను గుర్తించకుండా వెట్టి చాకరి చేయించుకోవడం సరైనది కాదు కార్మికుల సంక్షేమం కార్మికుల హక్కులు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పేరుతో తమ బాధ్యతనుండి తప్పుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో కార్మికుల సమస్య పరిష్కారం కావడం లేదు రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.,

# రాష్ట్ర అభివృద్ధి కనిపించడం లేదా ?

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో దాదాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు.అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వర్తింపజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు.అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, . అలాగే అన్న క్యాంటీన్ల అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా అలాగే ప్రస్తుత కాలం డ్రోన్లు ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు.రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. వైసిపి ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకే సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పని పాట లేకుండా చాలా పోస్టులు పెడుతున్నారని, అలాంటి వాళ్లను నమ్మే స్థితిలో లేరని సూర్యనారాయణ రెడ్డి అన్నారుఅల్లూరి జిల్లా అరకులోయ మండలం అరకులోయ సిహెచ్ సి లో పనిచేస్తున్న 39 మంది శానిటేషన్ వర్కర్స్ తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు చేస్తున్న సమ్మె విజయవంతం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సంపూర్ణ మద్దతు తెలిసారు కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయడం కోసం కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సరైనది కాదు అలాగే 2024 నవంబర్ నెలలో విడుదల చేసిన జీవో ప్రకారం 18600 వేతనాలు చెల్లించాలని కొత్తగా జ్వాయిన్ అయినా శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్ ఇవ్వాలని టెండర్స్ విధానం రద్దు చేయాలని డ్యూటీ షార్ట్ ఇవ్వాలని జాతీయ సెలవులు వర్తింప చేయాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని కార్మికులకు రెస్ట్ రూమ్ కేటాయించాలని అదనపు పనులు చేయించరాదని షిఫ్ట్ డ్యూటీ కేటాయించాలని సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు శ్రమను గుర్తించకుండా వెట్టి చాకరి చేయించుకోవడం సరైనది కాదు కార్మికుల సంక్షేమం కార్మికుల హక్కులు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పేరుతో తమ బాధ్యతనుండి తప్పుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో కార్మికుల సమస్య పరిష్కారం కావడం లేదు రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.,

# పదవీ విరమణ వెతలు

**హైదరాబాద్, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

రిటైల్ ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రభుత్వ తీరుతో వారు కంట కన్నీరు పెడుతున్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందక.. వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాపాయ స్థితిలో కొందరు కొట్టుమిట్టాడుతుంటే.. మరికొందరేమో బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఇంట్లో ఎదిగిన బిడ్డ పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు.ఉద్యోగ విరమణ పొందాక జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్ల నుంచి.. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టు తిరిగితే పనికావడంలేదు. పైగా ఫైల్ క్లియర్ చేయాలంటే వచ్చే మొత్తంలో 10 నుంచి 20 శాతం వరకు తమకివ్వాలని అధికారులు అడుగుతున్నారని పెన్షనర్లు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం పలుమార్లు సమీక్ష చేసినా వారి పరిస్థితి మార దంలేదు. పదవీ విరమణ పొంది ఏదాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల నల్లగొండ జిల్లాలో తనకు రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో మనోవేదనతో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంటినుంచి వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.కే కొండయ్య అనే మరో ఉపాధ్యాయుడు 'ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ను. ఎప్పుడు చనిపోతానో తెలియదు. ఆరో గ్యం విషమించింది. కడసారైనా తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చూసే భాగ్యం కలిగించం' దని ప్రభుత్వానికి మొరపెట్టుకొని ఇటీవల చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసింది.ముప్పు ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. కేసీఆర్ పెంచి న ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమయ్యాయి.అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు. ఇప్పటివరకు 8,672 మంది రిటైర య్యారు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 10 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్లు వరకు ప్రభుత్వం విడుదలచేయాల్సి ఉంది.సాధారణంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగు లు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నిం టినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం నెలలు గడుస్తున్నా పెన్షనర్లకు ఆ సొమ్మును ఇవ్వడంలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. ఆర్థిక భారంతో రిటైర్డ్‌మెం ట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే అప్పట్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్లే లేవు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. 2024లోనే 7,995 మంది రిటై రయ్యారు.ఈ ఏడాది 9,630మంది అవుతా రు, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పద వీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం సొమ్ములు చెల్లించడం లేదు. ఉద్యోగుల క్యాడర్ (స్థాయి)ను బట్టి ఇలా ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.30 లక్షలు, అత్యధికంగా రూ.80 లక్షలు రావల్సి ఉంది.ఇందులో జీపీఎఫ్ కిం ద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ.12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.16 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ.7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ.5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ.20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చల నేపథ్యంలో.. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ డబ్బులు గత నెలలో కొంత మొత్తంలో మంజూరు చేశారు.రిటైరైన ఉద్యోగులు) పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఇందుకు యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. రిటైరైన పెన్షనర్లకు ఉద్యో గ విరమణ తర్వాత చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరుకు సన్నద్ధమవుతున్నారు. బెనిఫిట్స్ అన్నీ విడుదల చేయా లని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరానున్నారు. ధర్నా చౌక్ వేదికగా నిరసన తెలపాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.పెండింగ్‌లోని బిల్లులన్నీ ఒకేసారి విడుదల చేయాలని అల్టిమేటం జారీచేసింది. నవంబర్ 10లోపు పెన్షనరీ బెనిఫిట్స్ జీపీఎఫ్, జీఎల్ఐ, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డెడ్‌లైన్ జారీచేసింది. లేకుంటే నవంబర్ 17న పెన్షనర్ల కుటుంబ సభ్యులతో కలిసి 33 సంఘాలతో జేఏసీ భారీ ధర్నాను ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో చేపట్టబోతోంది. ప్రభుత్వానికి నేడో రేపో జేఏసీ నోటీసులను అందించనుంది.బిల్లులు అందక కొంత మంది ఉద్యోగు లు, హెచ్ఎంలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. దీనిపై విచారిస్తున్న హైకోర్టు నాలుగు , ఆరు వారాలు గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన సం దర్భాలు బన్నాయి. బెన్‌ఫిట్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలిస్తున్నా, కొందరు అధికారులు చెల్లించ బడంలేదు. విడుదల చేయాలంటే 10 నుంచి 20 శాతం కమిషన్లు అడుగుతున్నట్లు విమర్శలున్నాయి. ఇచ్చేవారి బిల్లులను చకచక క్లియర్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. కమిషన్లు అడిగేవారు కూడా ఒకనాడు పదవీ విర మణ పొందాల్సిందే కదా.. అని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రెండవసారి తల్లి కాబోతున్న ఉపాసన



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు మరోసారి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే మరో బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఉపాసన తాజాగా షేర్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. రాబోయే చిన్నారికి గ్రాండ్ వెల్ కం చెబుతూ ఉపాసనకు స్పెషల్ వేడుక నిర్వహించారు. 'ఈ దీపావళి పండుగ. రెట్టింపు వేడుకలు, రెట్టింపు సంతోషం' అంటూ రాసుకొచ్చారు ఉపాసన. కుటుంబ సభ్యులందరూ కలిసి ఉపాసనకు కొత్తబట్టలు పెట్టి ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి సురేఖ దంపతులు, నాగబాబు, నిహారిక కొణిదెల, లావణ్య త్రిపాఠి ఇలా మెగా ఫ్యామిలీ మొత్తం వేడుకలో సందడి చేశారు. ఈ వీడియో వైరల్ అవుతోంది. అయితే, క్లీంకార ఫేస్ మాత్రం ఎక్కడా రివీల్ చేయకుండా జాగ్రత్త వహించారు.చరణ్, ఉపాసన ప్రేమ వివాహం చేసుకోగా... దాదాపు 11 ఏళ్ల తర్వాత 2023లో వీరికి క్లీంకార జన్మించారు. గత కొంతకాలంగా మెగా ఫ్యామిలీ నుంచి గుడ్ న్యూస్ వస్తుందనే వార్తలు హల్చల్ చేశాయి. వాటిని నిజం చేస్తూ అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఉపాసన రెండో ప్రెగ్నెన్సీ కాగా... కచ్చితంగా ఈసారి వారసుడి ఎంట్రీ కన్ఫర్మ్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



## దువా పిక్ ను విడుదల చేసిన దీపికా, రణవీర్

బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకోన్ రణవీర్ సింగ్ దంపతులు ఎట్టకేలకు తమ కుమార్తె దువా ఫేస్ రివీల్ చేశారు. దీపావళి సందర్భంగా ఫోటోస్ షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి.దీపావళి పండుగ సందర్భంగా ఫేస్ రివీల్ చేయగా దువా సో క్యూట్ అంటూ నెటిజన్లు, పలువురు ప్రముఖులు కామెంట్స్ చేస్తున్నారు.దీపికా రణవీర్ల వివాహం 2018లో జరగ్గా... వీరికి గతేడాది సెప్టెంబర్ 8న దువా జన్మించింది.అప్పటి నుంచి చిన్నారి ఫేస్ రివీల్ కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఓసారి ఎయిర్ పోర్టులో ఓ అభిమాని సీక్రెట్గా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ ఫోటో వైరల్ కాగా దీపికా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అఫీషియల్గా చిన్నారి ఫేస్ రివీల్ చేశారు.

# వర్మ షిఫ్టింగ్ తప్పదా

**కాకినాడ, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ రాజకీయ ప్రస్థానం ఎటూ అర్థం కాకుండా ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ కోసం తన స్థానాన్ని త్యాగం చేసిన వర్మకు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా? అన్న ప్రశ్న వర్మ వర్గీయుల నుంచి వినపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ కల్యాణ్ దాదాపు ఫిక్స్ చేసుకున్నట్లే కనపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ వదలిపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే పవన్ తన అడ్డాగా నియోజకవర్గాన్ని మార్చుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్నికయిన తర్వాత ఈ నియోజకవర్గానికి కొంత ఇమేజ్ ఏర్పడింది. అక్కడ భూముల ధరలు కూడా పెరిగాయి. అదేసమయంలో అక్కడ ఓటు బ్యాంకు కూడా పవన్ అక్కడే ఫిక్స్ అయ్యేలా చేసేటట్లే కనపడుతుంది. మరి మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏంటన్నది మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వర్మ పిఠాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేత కావడంతో పాటు టీడీపీలో కూడా కీలకమైన నేత. 2024 ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసినందుకు వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అప్పుడే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కూటమి ధర్మంతో పాటు జగన్ ను ఓడించాలన్న లక్ష్యంతో వర్మ కూడా పవన్ కల్యాణ్ విజయానికి కృషి చేశారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాత్రం పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య మాత్రం సఖ్యత లేదు. టీడీపీ నేతలను కట్టడి చేశామని చెప్పినప్పటికీ వర్మకు ఎలాంటి పదవి రాకపోవడం కొంత అసంతృప్తి వర్మ అనుచరుల్లో ఉంది.ఇక ఇటీవల మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలపై కూడా వర్మ అనుచరులు గరంగరంగా ఉన్నారట. నారాయణ తాను ఆ మాట అనలేదని సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వర్మను జీరో చేశామని టీడీపీ చెప్పడం వెనక ఇక భవిష్యత్ లో ఏ పదవి దక్కదని చెప్పకనే చెప్పినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్మకు అక్కడ ఎమ్మెల్సీ పదవో మరే పదవి ఇచ్చినా పిఠాపురం నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందని, అప్పుడు పవన్ కల్యాణ్ కు, తమకు గ్యాప్ ఏర్పడే అవకాశముందని పార్టీ నాయకత్వం వర్మకు భవిష్యత్ లోనూ ఏ పదవి దక్కే అవకాశముండకపోవచ్చని అంటున్నారు. మొత్తం మీద ఈ టర్మ్ లో మాత్రం వర్మ మాజీ ఎమ్మెల్యేగానే మిగిలిపోక తప్పదంటున్నారు.

# పవన్ వర్సెస్ ఆర్ ఆర్ ఆర్

**భీమవరం, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

ఏపీలోఒక అంశం హాట్ టాపిక్ అవుతోంది. నిన్న రోజంతా భీమవరం డిఎస్పి జయ సూర్య వార్తల్లో నిలిచారు. ఆయన విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం ఈ ప్రచారానికి కారణం. కూటమినేతల పేర్లు చెప్పుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ డీఎస్పీ జయ సూర్య పై అనేక రకాల ఫిర్యాదులు వచ్చాయి. భీమవరం పరిధిలో పేకాట శిబిరాలకు అండగా నిలుస్తున్నారని.. సివిల్ కేసుల్లో తల దూర్చుతున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ని ఆదేశించారు డిప్యూటీ సీఎం. ఇదే విషయాన్ని హోం శాఖ మంత్రితో పాటు బిజెపి కార్యాలయానికి సైతం సమాచారం అందించాలని పవన్ డిప్యూటీ కార్యాలయ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచి ఇది హాట్ టాపిక్ గా మారింది. అయితే తాజాగా ఈ అంశంపై మాట్లాడారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు.గన్నవరం డిఎస్పీగా ఉండేవారు జయసూర్య. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత ప్రదర్శించే వారని ఆయన పై ఆరోపణలు ఉన్నాయి. ఓ కూటమి ఎమ్మెల్యే మద్దతుతో ఆయన భీమవరం లో పోస్టింగ్ ఇప్పించుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ డీఎస్పీని ఓ కూటమి ఎమ్మెల్యే అండదండగా నిలుస్తున్నారని ఒక టాక్ అయితే ఉంది. సరిగ్గా ఇదే సమయంలో రఘురామకృష్ణంరాజు స్పందించడం గమనార్హం. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫిర్యాదుతో సీఎం చంద్రబాబు సైతం ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. దీనిపై నివేదిక ఇవ్వాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించారు. మరోవైపు హోం మంత్రిత్వ శాఖ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం ఏమిటి అన్న ప్రశ్న వస్తోంది. ఆయన కేవలం హోదా ప్రకారమే డిప్యూటీ సీఎం కానీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఫైనల్ అని.. మరి పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తున్నారని విలేకరులు హోంమంత్రి వంగలపూడి అనితను ప్రశ్నించారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మాది ఎన్డీఏ ప్రభుత్వమని.. అంతా సమాచారం తమ వద్ద ఉందని.. శాఖల మధ్య సమన్వయం కొనసాగుతోందని చెప్పారు.తాజాగా దీనిపై స్పందించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. భీమవరం డిఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందన్నారు. తనకున్న సమాచారం ప్రకారం జిల్లాలో పేకాట పై ఆయన నిఘా పుట్టారని.. అందుకే ఆయనపై అభియోగాలు వస్తున్నాయని అనుకుంటున్నాట్లు తెలిపారు. తన నియోజకవర్గం నుండి పరిధిలో ఎలాంటి పేకాట స్థావరాలు లేవని.. జూదం పై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు. తద్వారా రఘురామకృష్ణం రాజు భీమవరం డిఎస్పి కి క్లీన్ చీట్ ఇచ్చినట్లు అయింది. ఈ పరిణామం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో చూడాలి

# హైదరాబాద్ లో శాంతిభద్రతలు క్షీణించాయి

## బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**సికింద్రాబాద్ లక్ష్యం న్యూస్**

గోరక్ష సేవకుడు ప్రశాంత్ పై కాల్పులు జరగడం అమానుషంమని బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. గత కొన్నాళ్లుగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని సర్జరీ చేయాలని వైద్యులు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మజ్లీస్ ఆగడాలు మితిమీరిపోయాయి. హైదరాబాదులో శాంతి భద్రతలు క్షీణించాయి. పోలీసులు, నిఘా వ్యవస్థ విఫలమైందని ఈ ఘటనతో మరోసారి తెలిసింది. గోరక్ష సేవకులకు ప్రభుత్వం పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు.

# దిగొస్తున్న బంగారం ధర



**ముంబై, అక్టోబరు 23, లక్ష్యం న్యూస్**

భగ్గున మండిన బంగారం ధరలు.. ఇప్పుడు చల్లబడుతున్నాయి. ఇన్నాళ్లూ ఆకాశమే హద్దుగా పెరుగుతూ పోయిన గోల్డ్ రేట్లు.. కంప్లీట్ యూటర్న్ తీసుకున్నాయి. ఒక్కరోజులో 9వేలు పడిపోవడంతో.. బులియన్ మార్కెట్లో కాస్తంత రిలీఫ్ కనిపిస్తోంది. ఈనెల 16న 24 క్యారెట్ల తులం బంగారం లక్షా 36వేల ధర పలికింది. ఇక లక్షన్నరే టార్గెట్‌గా పసిడి పరుగులు తీస్తుందని అంతా భావించారు కాని.. జరిగింది వేరు. బంగారం రూటు మార్చి దిగొస్తోంది. అమెరికా లెక్కల ప్రకారం ఔన్సు బంగారం 4360 డాలర్లను తాకింది. రెండ్రోజులు అక్కడే చక్కర్లు కొట్టి.. ఒక్కసారిగా టప్ మని పడిపోయింది. రెండు రోజుల్లో 300 డాలర్లు దిగింది. ఇంకా తగ్గుతుందన్న టాక్ ఉంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో బంగారం ధర లక్షా 25వేల 880కి చేరింది. ఇక కిలో వెండి ధర.. లక్షా 74వేల 900కి చేరింది. వెండి ఒకానొక దశలో లక్షా 88వేలకు చేరుకుని.. ఇప్పుడు పదిహేను వేల వరకు దిగివచ్చింది. మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ట్రంప్ పేల్చిన బాంబుతో బంగారం పడిపోతోంది. చైనాతో ఇన్నిరోజులు కయ్యం పెట్టుకున్న ట్రంప్.. ఇప్పుడు ఆ దేశంపై సుంకాలు ఎక్కువ రోజులు కొనసాగవని సంకేతాలు ఇవ్వడంతో బంగారం తగ్గుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాదు.. కొన్ని రోజులుగా పెరుగుతూపోయిన బంగారం మార్కెట్లో.. ప్రాఫిట్ బుకింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదికూడా ఒక కారణమే. గతేడాది ట్రంప్ గెలిచిన దగ్గర్నుంచి పెరుగుతూపోయిన బంగారం ధర.. ఇప్పుడు తగ్గడానికి ముఖ్యమైన కారణమేంటంటే.. అనేక దేశాల్లో యుద్ధవాతావరణ పరిస్థితులు తొలగిపోయి.. సాధారణ పరిస్థితులు నెలకొనడం కూడా ఇంకో కారణం.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO